ఆంధ్రప్రభ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 22 నవంబర్ 2026 | 12 పేజీలు

చరిత్ర తెలుసుకుంటేనే భవిష్యత్తుకు బాటలు



మంత్రి నారాయణను పుష్పగుచ్ఛంతో స్వాగతిస్తున్న మేకపాటి శాంతికుమారి

- పుస్తకాలతో పాటు డిజిటల్ వ్యవస్థనూ అభివృద్ధి చేయాలి
- జిల్లా గ్రంథాలయానికి అనుబంధంగా 61 శాఖలు
- మంత్రి పొంగూరు నారాయణ
- స్టోన్‌హౌస్‌పేట గ్రంథాలయ భవనంపై మంత్రి ఆరా
- భవనం పటిష్టతపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశం

4 లో



- జిల్లా పరిషత్‌లో .. పెరిగిన మహిళా ప్రాతినిధ్యం
- 16 మంది మహిళా జడ్పీటీసీలు
- మండల పరిషత్‌లోనూ .. వారిదే పైచేయి
- 25 మండలాలకు మహిళలే అధినేత్రులు
- ఇటు జిల్లా .. అటు మండల పరిషత్‌లోనూ ఇక వారిదే హవా
- నారీమణులతో జడ్పీకి కొత్త కళ
- మండల పరిషత్‌లకు మహిళా కాంతులు
- జిల్లా వ్యాప్తంగా పెరిగిన మహిళా ప్రజా ప్రతినిధులు

స్థానిక సంస్థల్లో.. నారీ భేరి!

స్థానిక సంస్థల్లో మహిళా ప్రాతినిధ్యం కొత్త రికార్డు సృష్టిస్తోంది. జిల్లా పరిషత్ నుంచి మండల పరిషత్ వరకు నారీమణుల హవా కనిపిస్తోంది. జిల్లాలోని 35 జడ్పీటీసీ స్థానాలకు గాను 16 స్థానాల్లో మహిళలు విజయం సాధించారు. మండల పరిషత్‌ల విషయానికి వస్తే 35 మండలాల్లో ఏకంగా 25 చోట్ల మహిళలే అధ్యక్ష పీఠాలను అధిష్ఠించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. కొత్తగా కొలువుదీరిన జిల్లా పరిషత్‌లో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల పరిషత్‌ల్లోనూ మహిళా అధ్యక్షులే అధికంగా ఉండటంతో గ్రామీణ పాలనలో వారి పాత్ర మరింత కీలకం కానుంది. మహిళా రిజర్వేషన్ల అమలుతో స్థానిక రాజకీయాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ మహిళా ప్రాతినిధ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. జిల్లా, మండల స్థాయిల్లో పెరిగిన ఈ ప్రాతినిధ్యం సింహపురి రాజకీయాల్లో మహిళల కొత్త శకానికి నాంది పలుకుతోంది.



▪ నెల్లూరు బ్యూరో, (ఆంధ్రప్రభ)

మానవత్వానికి..
రూ. 25 వేల ప్రోత్సాహకం

- రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటే నగదు బహుమతి
- గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేరిస్తే రూ. 25 వేలు
- ఒక ప్రమాదంలో ఐదుగురికి అవకాశం
- నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసాపత్రం
- కలెక్టర్ హిమాన్షు శుక్లా

4 లో



జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

నగరాభివృద్ధికి సహకరించిన..
అందరికీ కృతజ్ఞతలు !

- దాదాపు రూ. 350 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- నగర మేయర్ దేవరకొండ సుజాత
- ఉల్లాసంగా కార్పొరేషన్ గత పాలకవర్గ చివరి సమావేశం
- సమావేశానికి విచ్చేసిన నూతన మేయర్ రూప్‌కుమార్‌కు ఘన స్వాగతం
- రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఘన సన్మానం

రాష్ట్ర పేజీలు 4 లో



రూప్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న మేయర్ సుజాత , కమిషనర్

కొడవలూరు కూటమిలో..
కుంపట్లు



4 లో

- గ్రామాల్లో గ్రూపుల గోల
- సర్పంచ్ బరిలో ఒకే పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు
- సమన్వయం కొరవడి కూటమి నేతల్లో గందరగోళం
- సొంత పార్టీ నేతలే ప్రత్యర్థులు
- కూటమి విజయావకాశాలకు గండం
- ప్రతిపక్షానికి ఈ అంశం కలిసొచ్చేనా ?

అన్న అంత్యక్రియల రోజే..
ఆగిన చెల్లెలి గుండె !

- రోడ్డు ప్రమాదంలో అన్న మృతి.. తీవ్ర మనోవేదనలో చెల్లెలు
- అంత్యక్రియలకు వెళ్లిన విమలమ్మకు గుండెపోటు
- రెండు రోజుల వ్యవధిలో ఇద్దరూ మృత్యువాత
- చెర్లోపల్లి, గొట్లపాలెం గ్రామాల్లో విషాదఛాయలు
- అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

4 లో



విమలమ్మ (ఫైల్‌ఫొటో)

చిల్లకూరు అభివృద్ధికి అవకాశం కల్పించండి

- 24, 25 వార్డు సభ్యులను గెలిపించండి
- రామచంద్రారెడ్డి, పట్టాభిరెడ్డి

చిల్లకూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని చిల్లకూరు గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించాలని పీఏసీఎస్ అధ్యక్షుడు కొండా రామచంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జ్ పట్టాభిరామిరెడ్డిలు 25వ వార్డు అభ్యర్థి కోడి బలరామయ్య, 24వ వార్డ్ అభ్యర్థి గుంజి లక్ష్మి ప్రసన్నలను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కరపత్రాలు అందజేశారు. శనివారం చిల్లకూరు గ్రామంలోని రెండు వార్డులలో పర్యటిస్తూ ఓటర్లను సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్లకూరు గ్రామం అభివృద్ధి చెందాలంటే మన గ్రామం నుంచి గూడూరు మున్సిపాలిటీ అభ్యర్థిగా చౌటురు శిరీష ఎన్నికల బరిలో ఉన్నారని తెలియజేశారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తానంకి నానాజీలు బలపరిచిన అభ్యర్థులు వారి గుర్తు సైకిల్ గుర్తు అని ఓటర్లకు తెలియజేశారు. చిల్లకూరు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే 25, 24 వార్డులలో పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. కృష్ణాపురం గిరిజన కాలనీ, అరుంధతివాడ గ్రామాలకు వెళ్లి ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుండడంతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చిల్లకూరు గ్రామంలో ఇప్పటికే మన నాయకులు తానంకి నానాజీ నాయకత్వంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ఇటీవల ప్రజలందరికీ అందుబాటులో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకనూ మన గ్రామానికి తాగునీటి సదుపాయాలు, రహదారులు, చెరువు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి వార్డు సభ్యులతో కలిసి మేము కూడా పనిచేస్తామని వారు తెలియజేశారు. వార్డు సభ్యులుగా అవకాశం కల్పిస్తే చిల్లకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రజలు ఆదరాభిమానాలతో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాటూరు నవీన్ చంద్ర, బెల్లంకొండ శివ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా నల్లపరెడ్డి కవితమ్మ



మాట్లాడుతున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

కోట, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : కోట మేజర్ గ్రామపంచాయతీ టీడీపీ సర్పంచ్ అభ్యర్థి నల్లపరెడ్డి కవితమ్మ అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు. గత వారం రోజుల నుంచి కోట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా నల్లపరెడ్డి కవితమ్మ, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిలు కూటమి అభ్యర్థులుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లు అయోమయంలో పడ్డారు. శనివారం టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డి స్వగృహంలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా నల్లపరెడ్డి కవితమ్మ ప్రకటించారు.

అన్యాయంగా మాపై కేసులు పెట్టారు



మాణికల నిర్మలమ్మ, మాణికల విజయమ్మ

కోట, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : రెక్కాడైతే కానీ డొక్కాడని గిరిజన మహిళలము.. మాపై ఎలాంటి కేసులు లేవు. మమ్మల్ని అన్యాయంగా కేసులో ఇరికించారు అని కోట మండలం కర్లపూడి గ్రామ పంచాయతీకి చెందిన గిరిజన మహిళలు మాణికల నిర్మలమ్మ, మాణికల విజయమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ కర్లపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎస్టీ మహిళా కావడంతో మేము నామినేషన్ వేయడం జరిగిందన్నారు. స్థానిక పోలీసులు ఎన్‌వోసీ ఇవ్వకుండా మీపై కేసులు ఉన్నాయని, పోలీస్ స్టేషన్‌కి రమ్మన్నారు. ఎన్‌వోసీ లేకపోవడంతో మా నామినేషన్ స్కూటీలో తిరస్కరించడం జరిగిందన్నారు. గూడూరు ఆర్డీవోను కలిసి అప్పీలకు వెళ్తున్నామన్నారు.

ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దాఖలు



నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న సీఐ దుర్గాప్రసాద్ రావు

కొడవలూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కొడవలూరు సీఐ దుర్గా ప్రసాదరావు తెలిపారు. కొడవలూరు మండల పరిధిలోని అన్ని పంచాయతీలకు ఎనిమిది నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూడంచల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ కేంద్రాలను ఎస్సై కోటిరెడ్డితో కలిసి పరిశీలించారు.

ఎన్నికల నామినేషన్‌కు పటిష్ట బందోబస్తు



మాట్లాడుతున్న ఎస్సై హనీఫ్

మనుబోలు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : డిసెంబర్ 2న జరిగే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 21, 22, 23 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం మనుబోలు-1 సచివాలయం వద్ద ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 పంచాయతీలకు ఎనిమిది నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఐ, ఎస్సైలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి సుమారు 50 మంది నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్నారని వివరించారు.

ఎన్నికల విధులపై పీవో, ఏపీవోలకు శిక్షణ

ఆత్మకూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆత్మకూరు మండలంలోని 500 మంది ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని ఎన్నికల నిర్వహణలో అధికారులు అనుసరించాల్సిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్‌కు ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ఎన్నికల సామగ్రి వినియోగం, ఓటింగ్ ప్రక్రియ, పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్పించారు. శిక్షకులు కే. రవీంద్ర, ఎస్.డి. కరీముల్లా 500 మంది పీవో, ఏపీవోలకు ఎన్నికల విధులపై శిక్షణ అందించారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో

పంటపాళెం సర్పంచ్ అభ్యర్థిగా ఆలపాక నామినేషన్



నామినేషన్ దాఖలు చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి పద్మ

ముత్తుకూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : పంటపాళెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆలపాక పద్మ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. పంటపాళెం స్వర్ణ గ్రామం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల- 2026 సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరణ కేంద్రంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా ఆన్ని వార్డు స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొదట గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. బడుగు, బలహీన వర్గాలు అధిక సంఖ్యలో మద్దతు తెలిపారు. అట్టహాసంగా కార్యక్రమం జరిగింది. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆశీస్సులు, మండల పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి సహకారం, వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అండదండలతో పోటీ చేస్తున్నామని ఆలపాక తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలపాక శ్రీనివాసులు, ప్రభాకర్ నాయుడు, మారు సుధాకర్ రెడ్డి, చెంగారెడ్డి, దిలీప్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ఇరుపార్టీల అభ్యర్థులు

కొండాపురం, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : 26వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఇరు పార్టీల అభ్యర్థులు పోటా పోటీగా తలపడుతున్నారు. మంగళవారం జరిగిన నామినేషన్లలో సర్పంచ్ అభ్యర్థులుగా 118 మంది నామినేషన్ దాఖలు చేయగా.. శనివారం జరిగిన విత్ డ్రాలో 73 మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకున్నారు. చింతలదేవి పంచాయతీకి సంబంధించిన అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అలానే 424 మంది మెంబర్లుగా నామినేషన్ దాఖలు చేసి ఉండగా విత్ డ్రాలలో 201 మంది మెంబర్లు విత్‌డ్రా చేసుకున్నారు. 39 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. భీమవరప్పాడు పంచాయతీపై సర్పంచ్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు, గానుగ పెంట పంచాయతీ ముగ్గురు అభ్యర్థులు, గరిమెనపెంట పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, గొట్టిగుండాల పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, గొట్టిగుండాలపాలెం పంచాయతీ ముగ్గురు అభ్యర్థులు, గుడవల్లుళ్లూరు పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, ఇస్కదామెర్ల పంచాయతీ నలుగురు అభ్యర్థులు, కొమ్మి పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, మర్రిగుంట పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, నేకునాంపేట పంచాయతీ నుంచి ఇద్దరు అభ్యర్థులు, పార్లపల్లి పంచాయతీ ముగ్గురు అభ్యర్థులు, రేణమాల ఇద్దరు అభ్యర్థులు, సాయిపేట ముగ్గురు అభ్యర్థులు, సత్యవోలు పంచాయతీ ఇద్దరు అభ్యర్థులు, శెట్టిపాలెం పంచాయతీ నుంచి ఇద్దరు అభ్యర్థులు, తూర్పుయర్రబల్లి పంచాయతీ నుంచి ముగ్గురు అభ్యర్థులు, ఉప్పులూరు పంచాయతీ నుంచి ఇద్దరు అభ్యర్థులు, వెలిగండ్ల పంచాయతీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎంపీడీవో ఎస్. ఆదినారాయణ తెలిపారు.

మాతృమూర్తి వర్ధంతికి పలు సేవా కార్యక్రమాలు

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : శ్రీకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) తన మాతృమూర్తి స్వర్గీయ బండి వనమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా శనివారం గూడూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకోసం ఐదు కుర్చీలు అందజేశారు. మినీ గురుకులం పాఠశాలలో నూతనంగా నిర్మించిన వేదిక ప్రహరీ గోడను ప్రారంభించారు. అనంతరం ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మాతృమూర్తి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు బండి కృష్ణయ్య, వనమ్మ స్ఫూర్తితో పేదలు, విద్యార్థులు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంవో డాక్టర్ ప్రసూన, మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు కేవీ రజనీకుమారి, కేర్ టేకర్ కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఆసుపత్రి సిబ్బంది, వృద్ధులు, ప్రగతి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం చేస్తున్న మయూరి శ్యామ్

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు పూర్తి బాధ్యత స్టేజ్-2 అధికారులదే..
- ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్

అనంతసాగరం, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : మండలంలో ఈ నెల 29వ తేదీన జరగనున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి స్టేజ్-2 అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీకి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక స్టేజ్-2 అధికారిని నియమించగా, ఎన్నికల ప్రక్రియలో వీరు కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. పోలింగ్ నిర్వహణ నుంచి ఓట్ల లెక్కింపు వరకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, కౌంటింగ్ అనంతరం ఎన్నికైన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించడం, తదనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించడం వంటి బాధ్యతలు స్టేజ్-2 అధికారులపై ఉంటాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా స్టేజ్-2 అధికారులు నిర్వహించాల్సిన ఎన్నికల రికార్డులు,



అధికారులకు సూచనలిస్తున్న ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్

పోలింగ్ ప్రక్రియలో పాటించాల్సిన విధివిధానాలు, కౌంటింగ్ నిర్వహణ, ఎన్నికల అనంతరం చేపట్టాల్సిన చర్యలు, ఉపసర్పంచ్ ఎన్నికకు సంబంధించిన విధులు, బాధ్యతలపై ఎంఓటీలు చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవికుమార్ సమగ్రంగా అవగాహన కల్పించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ఎన్నికలు విజయవంతం కావడానికి కృషి చేయాలని శిక్షణలో సూచించారు.

జయమ్మను ఆశీర్వదించి గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి

కలిగిరి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : కలిగిరి వైసీపీ బలపరిచిన పోటీ అభ్యర్థి దాసరి జయమ్మను, వార్డు సభ్యులను ఆశీర్వదించి గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని మాజీ జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి చేపట్టారు. స్థానిక కొత్తూరు సెంటర్, ఎర్రతోట నడుమూరు సొసైటీ, తదితర వార్డులలో ఆయన ప్రచారం చేశారు. తాను, తన తమ్ముడు కొండారెడ్డి హయాంలో కలిగిరిని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధికి ఓటేయాలన్నారు. ఏడో వార్డు ముద్దులూరి మధు, 9వ వార్డు గంజాం పోలయ్య, 5వ వార్డుభీమవరపు లక్ష్మిల గెలుపు కోసం ప్రచారం చేశారు.

సర్పంచ్ అభ్యర్థిగా రమణయ్య నామినేషన్



నామినేషన్ దాఖలు చేస్తున్న నందిపోగు రమణయ్య

కొడవలూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : సీపీఐ పార్టీ తరపున యల్లాయపాలెం సర్పంచ్ అభ్యర్థిగా నందిపోగు రమణయ్య యల్లాయపాలెం పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఇద్దరు వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేశారు.

43వ వార్డులో శ్రీనివాసులు ప్రచార హోరు

- ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసిన టీడీపీ అభ్యర్థి
- చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరు శిరీషకు మద్దతుగా విజ్ఞప్తి



ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రీనివాసులు

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు మున్సిపాలిటీ 43వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కటికాల శ్రీనివాసులు ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. వార్డులోని కాపువీధి, మెయిన్‌రోడ్డులో పర్యటిస్తూ స్థానిక ఓటర్లను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి తనకు మద్దతు తెలపాలని కోరారు. వార్డులోని సమస్యలు, ప్రజల అవసరాలపై స్థానికులతో చర్చిస్తూ, ప్రజా ప్రతినిధిగా అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు అండదుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొంటూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరు శిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కటికాల శ్రీనివాసులు ఓటర్లను కోరారు. విద్యావంతురాలైన శిరీషకు మద్దతు తెలిపి గూడూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని ప్రచారంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం



వృద్ధులకు మూత్రశోషక వస్త్రాలు అందజేస్తున్న నిర్మల, తదితరులు

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : పేద ప్రజలకు సేవ చేయడమే ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి ప్రధాన లక్ష్యమని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె. నిర్మల పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్న సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యంలో అమరావతి హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వృద్ధులకు వైద్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే పి.మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఎం. జీవని రెడ్డి సహకారంతో మంచానికే పరిమితమైన వృద్ధులకు డైపర్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు, చిన్నపిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు అవసరమైన వైద్య సహాయం, మందులు అందించడం సంతృప్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ హెలెన్ ఆస్తాల్, కార్యదర్శి సుప్రియ, శశికళ, పవిత్ర, సాయి సుమతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు 44 నామినేషన్లు

కొడవలూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ దాఖలు చేయుటకు తొలి రోజు అయిన శనివారం 44 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారావు తెలిపారు. వీటిలో 14 నామినేషన్లు సర్పంచ్ అభ్యర్థులు, 30 నామినేషన్లు వార్డు సభ్యులు దాఖలు చేసినట్లు తెలిపారు.

ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు వేసే అవకాశం



కావలి (రూరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నవంబర్ 26, 2026న జరగనున్న మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన, కావలి మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలనుకునే సిబ్బంది నవంబర్ 22, 23 తేదీల్లో కావలి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను సంప్రదించాలని సూచించింది. ఇందుకోసం ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు ఎన్నికల విధుల నియామక పత్రాన్ని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపింది. సిబ్బంది తమ ఓటు హక్కును కోల్పోకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కార్యాలయం సూచించింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌ని మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. శేఖర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 99899 33474
వాహనము తనిఖీ కొరకు : 99204 59242

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం (హైపోథికేషన్)

1) ఋణగ్రహీత పేరు : శ్రీ పిడుగు గోపి, తండ్రి : పి. కాటయ్య, 2-21, బ్రాహ్మణపల్లి గ్రామం & పోస్ట్, కెవిబి పురం మండలం, తిరుపతి - 517643.

క్ర.సం.	వాహనము నెం.	కంపెనీ / వ్యూయల్	మోడల్/కలర్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UJ 7670	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,50,000/-	Rs.85,000/-
వాహనము తనిఖీ చేయు ప్రదేశం: పద్మనాభయ్య పార్కింగ్ యార్డు, బుజ బుజ నెల్లూరు, నెల్లూరు జిల్లా.					
2	AP 39 UJ 7671	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,50,000/-	Rs.85,000/-
వాహనము తనిఖీ చేయు ప్రదేశం: శ్రీ బాలాజీ పార్కింగ్ యార్డు, తిరుపతి					

2) ఋణగ్రహీత పేరు : శ్రీ జగడం హరిబాబు, తండ్రి : జగడం సుబ్రహ్మణ్యం, 3-133, కర్లపూడి గ్రామం, కోవనూరు పోస్ట్, కెవిబి పురం మండలం, తిరుపతి జిల్లా - 517643.

క్ర.సం.	వాహనము నెం.	కంపెనీ / వ్యూయల్	మోడల్/కలర్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UK 2473	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,50,000/-	Rs.85,000/-
వాహనము తనిఖీ చేయు ప్రదేశం: పద్మనాభయ్య పార్కింగ్ యార్డు, నాయుడుపేట					
2	AP 39 UK 2474	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,50,000/-	Rs.85,000/-
వాహనము తనిఖీ చేయు ప్రదేశం: శ్రీ బాలాజీ పార్కింగ్ యార్డు, బొట్టు గార్డెన్, బైపాస్ రోడ్డు, తిరుపతి					

3) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ రాయల్ ఇండిగో ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కూరపాటి నాగభూషణమ్మ, చెరుకుమూడి గ్రామం, మనుబోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524405.

క్ర.సం.	వాహనము నెం.	కంపెనీ / వ్యూయల్	మోడల్/కలర్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UK 3243	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,75,000/-	Rs.87,500/-
2	AP 39 UK 3244	EICHER 6016 N CWC OMNIBUS / DIESEL	2022 / SALOON / BLUE AND WHITE	Rs.8,50,000/-	Rs.85,000/-
పై వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: పద్మనాభయ్య పార్కింగ్ యార్డు, బూరాన్‌పూర్, నెల్లూరు జిల్లా - 524123					

ఇ-వేలం తేది మరియు సమయం : 30-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04-00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 29-11-2026 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో పెంచించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం చేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్కువ చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవ్వదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 23-11-2026 నుండి తేదీ: 29-11-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జిఎస్‌టి & టిసిఎస్ వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయోడి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడుతుంది.

తేది : 21-11-2026, ప్రదేశం : విజయవాడ | సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

మానవత్వానికి రూ. 25 వేల ప్రోత్సాహకం

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2023 అక్టోబర్ 3వ తేదీన ప్రారంభించిన రాహ్-వీర్- గుడ్ సమారిటన్ రివార్డ్ స్కీమ్' ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమల్లో ఉందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రి లేదా ట్రామా కేర్ సెంటర్‌కు చేర్చి వారి ప్రాణాలను కాపాడిన వారికి రూ.25,000 నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసాపత్రం అందజేస్తారన్నారు. గతంలో ఈ ప్రోత్సాహక మొత్తం రూ.5,000 ఉండగా, దానిని రూ.25,000కు పెంచారన్న కలెక్టర్ ఒక రోడ్డు ప్రమాద ఘటనలో గరిష్ఠంగా ఐదుగురు సహాయకులకు ఈ ప్రోత్సాహకాన్ని అందించే అవకాశం ఉందన్నారు.

మానవతా దృక్పథంతో స్పందించాలి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ప్రమాదం జరిగిన గంటలోపు ఆసుపత్రికి చేర్చి అతని ప్రాణాలను కాపాడిన ఎవరైనా ఈ పథకానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. కులం, మతం, వృత్తి, ప్రాంతంతో సంబంధం లేకుండా సామాన్య పౌరులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, స్థానిక ప్రజలు ఈ పథకం ద్వారా ప్రోత్సాహకం పొందవచ్చన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిని అనవసరమైన పోలీసు విచారణలు, వేధింపులకు గురిచేయకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, గుడ్ సమారిటన్ మార్గదర్శకాల ప్రకారం రక్షణ కల్పిస్తారన్నారు. సహాయం చేయడానికి ముందుకు వచ్చేవారు పోలీసు లేదా న్యాయపరమైన ఇబ్బందులకు గురవుతామనే భయాన్ని వీడాలని సూచించారు.

ప్రోత్సాహకం పొందే విధానం

ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లినప్పుడు, బాధితుడిని తీసుకొచ్చిన సహాయకుడి వివరాలను ఆసుపత్రి నమోదు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత పోలీసులు ప్రమాద వివరాలను పరిశీలించి, అర్హతను నిర్ధారించి జిల్లా రహదారి భద్రత విభాగం, రవాణా శాఖకు ప్రతిపాదనలు పంపిస్తారని వివరించారు. జిల్లా రవాణా అధికారి ద్వారా కలెక్టర్‌కు సిఫార్సు చేయగా, ఆమోదం అనంతరం నిబంధనల ప్రకారం నగదు ప్రోత్సాహకాన్ని లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాకు జమ చేస్తారని పేర్కొన్నారు.

ప్రజల భాగస్వామ్యం కీలకం

రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, జాతీయ రహదారుల వెంబడి ఉన్న హోటళ్లు, దాబాల నిర్వాహకులు, స్థానిక ప్రజలకు పథకం వివరాలను తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలను చూసి భయపడి దూరంగా ఉండకుండా మానవతా దృక్పథంతో స్పందించి క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 108 లేదా 112కు సమాచారం అందించి సహాయం పొందాలని సూచించారు. ప్రతి ప్రాణం విలువైనదని ఆ ప్రకటనలో పేర్కొన్న హిమాన్షు శుక్లా ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడటంతో పాటు రూ.25 వేల నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రం పొందే అవకాశం ఉందన్నారు.

అన్న అంత్యక్రియల రోజే..
ఆగిన చెల్లెలి గుండె !

మనుబోలు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : అన్నాచెల్లెళ్ల అనుబంధం అనుబంధాలన్నింటిలోనూ ప్రత్యేకమైనది. కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన అన్న ఇక లేడన్న వార్త ఆ చెల్లెలి గుండెను కలచివేసింది. రోడ్డు ప్రమాదంలో అన్న మృతి చెందాడన్న విషాదాన్ని ఆమె జీర్ణించుకోలేకపోయింది. అన్న అంత్యక్రియలకు హాజరైన సమయంలోనే గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచింది. రెండు రోజుల వ్యవధిలో అన్నాచెల్లెళ్లిద్దరూ మృత్యువాత పడటంతో రెండు గ్రామాల్లోనూ తీరని విషాదం అలుముకుంది. మనుబోలు మండలం వడ్లపూడి పంచాయతీ గొట్లపాలెం గ్రామానికి చెందిన విమలమ్మ (50) శనివారం గుండెపోటుతో మృతి చెందింది. ఆమె అన్న ప్రభాకర్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అన్న మరణవార్త తెలిసినప్పటి నుంచి విమలమ్మ తీవ్ర మనోవేదనకు గురైంది. శనివారం అన్న అంత్యక్రియలకు హాజరైన ఆమె.. అక్కడే ఒక్కసారిగా గుండెల్లో నొప్పితో కుప్పకూలింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను పొదలకూరు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వివరాల్లోకి వెళితే.. పొదలకూరు మండలం బిరదవోలు చెర్లోపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ శుక్రవారం గూడూరులో జరిగే గొర్రెల సంతకు మోటార్‌సైకిల్‌పై బయలుదేరాడు. మార్గమధ్యంలోని బ్రాహ్మణపల్లి వద్ద రోడ్డుపై ఎర్రగడ్డల బస్తాలు పడి ఉండటంతో వాటిలోని ఎర్రగడ్డలు రోడ్డంతా చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ క్రమంలో వాటిపై నుంచి వెళ్తున్న ప్రభాకర్ మోటార్‌సైకిల్ అదుపుతప్పి జారిపడింది. అదే సమయంలో పొదలకూరు నుంచి గూడూరు వైపు వెళ్తున్న బస్సు డ్రైవర్ ఆకస్మికంగా బ్రేకులు వేయడంతో బస్సు అదుపుతప్పి ముందుకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనలో బస్సు ముందు భాగాన్ని ఢీకొని ప్రభాకర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభాకర్‌కు భార్య, పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం ఆయన మృతదేహాన్ని శుక్రవారం స్వగ్రామమైన బిరదవోలు చెర్లోపల్లికి తీసుకెళ్లారు. అన్న మరణవార్త విన్న విమలమ్మ అప్పటి నుంచి కన్నీరుమున్నీరుగా విలపించింది. శనివారం గొట్లపాలెం నుంచి చెర్లోపల్లికి అన్న అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్లింది. అంత్యక్రియలు జరుగుతున్న సమయంలో అన్నను కోల్పోయిన బాధతో తీవ్రంగా రోదిస్తూ మనస్తాపానికి గురైంది. అదే సమయంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెళ్లు రెండు రోజుల వ్యవధిలో మృతి చెందడం ఇరు గ్రామాల ప్రజలను కలచివేసింది. నిన్నటి వరకు కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉన్న ఇద్దరూ ఇలా అకాల మరణం చెందడంతో వారి కుటుంబాల్లో తీరని విషాదం మిగిలింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఈ విషాద ఘటన నిదర్శనంగా నిలవగా, బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.

మొదలైన మూడో విడత
నామినేషన్ల స్వీకరణ

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : జిల్లాలో మూడవ దశ ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శనివారం మొదలైంది. డిసెంబర్ 3న నెల్లూరు,కావలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం,కోవూరు,ఇందుకూరుపేట,నెల్లూరు రూరల్,మనుబోలు, వెంకటాచలం,తోటపల్లిగూడూరు, పొదలకూరు,ముత్తుకూరు ,కొడవలూరు, విడవలూరు, సైదాపురం,రాపూరు మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న విషయం విధితమే. అందుకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శనివారం మొదలైంది. మొదటి రోజు సర్పంచుల స్థానాలకు సంబంధించి బుచ్చిరెడ్డిపాలెం మండలంలో 6..కోవూరు మండలంలో 14.. ఇందుకూరుపేట మండలంలో 14 ..నెల్లూరు రూరల్ మండలంలో 15.. మనుబోలు మండలంలో ఇద్దరు.. వెంకటాచలం మండలంలో 13.. తోటపల్లి గూడూరు మండలంలో ముగ్గురు ..పొదలకూరు మండలంలో 16.. ముత్తుకూరు మండలంలో 10 ..కొడవలూరు మండలంలో 14.. విడవలూరు మండలంలో 12 ...సైదాపురం మండలంలో 14.. రాపూరు మండలంలో 11 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇక వార్డులకు సంబంధించి ఇందుకూరుపేట మండలంలో 23.. కోవూరులో 29.. ఇందుకూరుపేటలో 43.. నెల్లూరు రూరల్‌లో 44.. మనుబోలులో 8.. వెంకటాచలంలో 55.. తోటపల్లి గూడూరులో 15.. పొదలకూరులో 49... కొడవలూరులో 30.. విడవలూరులో 51.... సైదాపురంలో 67.. రాపూరులో పదిమంది నామినేషన్లు దాఖలు చేశారు.

కొడవలూరు..
కూటమిలో కుంపట్లు

కొడవలూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): స్థానిక ఎన్నికల వేళ కొడవలూరు మండలంలో అధికార కూటమికి వర్గపోరు తలనొప్పిగా మారుతోంది. గ్రామాల్లో ఒక్కో పార్టీ నుంచి ఒక్కో అభ్యర్థి బరిలో ఉండాల్సిన పరిస్థితికి భిన్నంగా.. అధికార కూటమిలోని నాయకుల మధ్య సమన్వయ లోపం కారణంగా కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించుకోవడంతో పాటు ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. నాయకుల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించి, అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాల్సిన పైస్థాయి నేతలు ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారుతోంది.గ్రామస్థాయిలో ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది నాయకులు తమకే టికెట్ దక్కాలంటూ పట్టుబడుతుండటంతో పోటీ అనివార్యమవుతోంది. పైస్థాయిలో ఒకరికి అభ్యర్థిత్వం ఖరారైనప్పటికీ గ్రామస్థాయికి వచ్చేసరికి మరో వర్గం కూడా పోటీకి దిగుతోంది. దీంతో అధికార కూటమి తరపున ఎవరు బరిలో ఉంటారనే అంశంపై గ్రామాల్లో చర్చ జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆశావహులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గెలిచినా.. ఓడినా నష్టమే !

ఒకే పార్టీకి చెందిన ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉంటే చివరకు గెలిచేది ఒక్కరే. అయితే ఈ పోటీ వల్ల పార్టీకి మాత్రం నష్టం తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గెలిచిన అభ్యర్థి వర్గం సంతోషించినా.. ఓటమి పాలైన మరో వర్గం అసంతృప్తితో దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం టికెట్ విషయంలో తలెత్తిన విభేదాలు ఎన్నికల తర్వాత కూడా కొనసాగితే భవిష్యత్తులో రాజకీయ పరిణామాలు మారే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీల వైపు మొగ్గుచూపితే అధికార కూటమికి రాజకీయంగా నష్టం జరిగే ప్రమాదం ఉందని చర్చించుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు ఈ పరిణామాల ప్రభావం కనిపించకపోయినా, భవిష్యత్తులో జరిగే ఎన్నికల నాటికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికైనా కూటమి పెద్దలు జోక్యం చేసుకుని వర్గ విభేదాలను పరిష్కరించకపోతే గ్రామాల్లో పార్టీ పరిస్థితి మరింత బలహీనపడే అవకాశముంది.

ప్రతిపక్షానికి కలిసొచ్చేనా ?

అధికార కూటమిలో చోటుచేసుకుంటున్న వర్గపోరును ప్రతిపక్ష పార్టీలు నిశితంగా గమనిస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న విభేదాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తే కూటమి విజయావకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ పరిణామాలను అధికార కూటమి నాయకత్వం ఎలా చక్కదిద్దుతుందో, గ్రామాల్లో నెలకొన్న అసంతృప్తిని ఎలా తగ్గిస్తుందో వేచి చూడాల్సిందే.

చరిత్ర తెలుసుకుంటేనే
భవిష్యత్తుకు బాటలు

నెల్లూరు(కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేట గ్రంథాలయాన్ని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. 1952లో ఏర్పాటైన ఈ గ్రంథాలయం సుమారు 120 ఏళ్లకు పైగా పురాతన నిర్మాణంతో కూలిపోయే స్థితికి చేరడం, ఇటీవల పెచ్చులు ఊడిపడటంతో భవన పరిస్థితిపై మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శాంతికుమారి, కమిషనర్, మేయర్ అభ్యర్థి విజేతతో కలిసి పలు అంశాలపై చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీలు, పంచాయతీలలో గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3లుగా ఈ గ్రంథాలయానికి అనుబంధంగా మొత్తం 61 శాఖలు ఉన్నాయన్నారు. ఇక్కడ పోటీ పరీక్షల కోసం చదివే విద్యార్థుల సంఖ్య పెరుగుతుండగా, గత ఏడాది వివిధ పోటీ పరీక్షల్లో 41 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని, వీరిలో 22 మంది టీచర్లు, 17 మంది పోలీసులు, ఇద్దరు గ్రూప్-2, ముగ్గురు ఎస్ఎస్సీకి ఎంపికయ్యారని వెల్లడించారు. చైర్‌పర్సన్ అభ్యర్థన మేరకు డెమోలిషన్ స్టేజ్‌కు చేరిన భవనాన్ని పరిశీలించామని, దీన్ని కూల్చివేయాలా లేక వినియోగించవచ్చా అనే దానిపై ఆర్ అండ్ బీ అధికారులు స్ట్రెంత్ స్టడీ చేసి సర్టిపై చేయాలని ఆదేశించామన్నారు. గూడూరు, కావలి మున్సిపల్ ఎన్నికల తర్వాత తనిఖీ చేస్తారని, భవనం పనికిరాని పక్షంలో డెమోలిష్ చేసి వెనుక వైపు అసంపూర్తిగా ఉన్న స్ట్రక్చర్‌ను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలతో పాటు చరిత్రను తెలుసుకుని మంచిని తీసుకుని చెడును పక్కన పెట్టగలగాలని, నేటి యువత అంతా డిజిటల్‌వైపు ఉన్నందున పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో డిజిటలైజేషన్ వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాలని ఆదేశించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి విజేత రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ నందన్, మాజీ జెడ్పీటీసీ విజేతరెడ్డి, 16వ డివిజన్ కార్పొరేటర్ కమ్మ కళ్యాణి, పలువురు కార్పొరేటర్లు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సహకరించిన.. అందరికీ కృతజ్ఞతలు !

నెల్లూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ మౌలిక వసతుల కల్పనతో పాటు వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో తన పాలనలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మేయర్ దేవరకొండ సుజాత తెలియజేశారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం నెల్లూరు నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మేయర్ సుజాత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు.సమావేశంలో ప్రవేశపెట్టిన 41 అజెండాలు, 3 టేబుల్ అజెండాలను సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల సారథ్యంలో వారి సహకారంతో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులను కల్పించడంలో సఫలీకృతమయ్యానని ప్రకటించారు. మేయర్‌గా తన పరిపాలన కాలంలో నెల్లూరు నగరపాలక సంస్థలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమగ్ర నివేదికను వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ ప్రాజెక్టు ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో సుమారుగా 240 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, 6.29 కోట్లతో సీసీ రోడ్లు, రూ. 1.94 కోట్లతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు, రూ. 4.04 కోట్లతో వీధి దీపాలు, పార్కులు, డివైడర్లు, రూ. 1.56 కోట్లతో సోలార్ ఎనర్జీ ప్రాజెక్ట్, రూ.48 కోట్లతో యూజీడీ ఫేజ్-1, రూ. 7.43 కోట్లతో స్మశానవాటికలు, షాదీ మంజిల్, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తరగతి గదులు, సచివాలయ భవనాలు, ఇతర పనులు, రూ. 2 కోట్లతో ట్రాఫిక్ సిగ్నల్స్, రూ. 17.77 కోట్లతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రూ. 5.56 కోట్ల రూపాయలతో ఇ-ఆటోలు, ఛార్జింగ్ స్టేషన్లు, ఇతర వాహనాల ఏర్పాటు, మొత్తం 9 నెలల పాలనలో రూ. 334.59 కోట్ల రూపాయలతో నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశామని మేయర్ ప్రకటించారు. ఇందుకు సహకరించిన సహచర కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, డివిజన్ల నాయకులు, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా మేయర్ కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ 2021-26 పాలకమండలి సభ్యుల పదవీకాలం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని సమావేశంలో భాగంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ వై.ఓ నందన్, డిప్యూటీ మేయర్లు సభ్యులందరికీ పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, సయ్యద్ తహసీన్, కో ఆప్షన్ సభ్యులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో .. నారీ భేరి !

నెల్లూరు బ్యూరో, ఆంధ్రప్రభ : జిల్లా రాజకీయాల్లో మహిళా ఆధిపత్యం రోజురోజుకూ పెరుగుతూ వస్తుంది. తాజాగా జరిగిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కూడా నారీమణులదే పైచేయి అయింది. జడ్పీటీసీలు, మండలాధ్యక్షుల్లో కూడా మహిళల ప్రాతినిధ్యం అమాంతంగా పెరిగింది. జిల్లా వ్యాప్తంగా 35 జడ్పీటీసీల్లో 16 స్థానాల్లో మహిళలే విజయం సాధించి జిల్లా పరిషత్‌లో అడుగు పెట్టారు. ఇక మండల పరిషత్‌లో అయితే 35 మండలాల్లో ఏకంగా 25 మండలాలకు మహిళలే అధినేత్రీలుగా అందలం ఎక్కారు. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో కీలకమైన జిల్లా పరిషత్‌లోనూ.. అటు మండల పరిషత్‌లోనూ మహిళా ప్రాతినిధ్యం భారీగా పెరిగింది. దీంతో గత రెండు రోజుల క్రితం కొత్త సభ్యులతో కొలువుదీరిన జిల్లా పరిషత్ మహిళలతో కళకళలాడుతూ కనిపించింది. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 25 మండలాల్లో మండలాధ్యక్షులుగా మహిళలే విజయం సాధించి మండలాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడంతో అటు మండల పరిషత్‌లోనూ మహిళా ప్రజా ప్రతినిధుల సంఖ్య జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పెరిగింది. దీంతో జిల్లావ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా చట్ట సభల్లో మహిళా ప్రతినిధులు తమ గళం విప్పి వాటిని పరిష్కరించుకునే అవకాశం లభించినట్లయింది. రాష్ట్రప్రభుత్వం కొత్తగా తెస్తున్న మహిళా రిజర్వేషన్ అమలు చేయడం, స్థానిక సంస్థల్లో 50 శాతం పైగా స్థానాలను మహిళలకే కేటాయించడంతో జిల్లాలోని అన్నీ ప్రాంతాల్లో మహిళలకు అవకాశాలు లభించినట్లయింది. ప్రస్తుతం జరగబోతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా మహిళా ఆధిపత్యం స్పష్టంగా కనపడుతోంది. గతంలో జిల్లా నుంచి కొంతమంది మహిళలు మాత్రమే జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు ఎన్నికయ్యారు. ఇక అసెంబ్లీ, పార్లమెంట్‌లకు అయితే కేవలం అతి కొద్ది మంది మాత్రమే జిల్లా నుంచి పోటీచేసే అవకాశం లభించింది. ప్రస్తుతం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒక్కరే జిల్లా నుంచి అసెంబ్లీకి వెళ్లారు. గతంలో నెల్లూరు పార్లమెంట్ నుంచి పనబాక లక్ష్మి, ఉక్కాల రాజేశ్వరమ్మ, కుడుముల పద్మశ్రీ, అలాగే వెంకటగిరి నుంచి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, కావలి నుంచి మాగుంట పార్వతమ్మ ఇలా అతి తక్కువ మంది మాత్రమే అసెంబ్లీ, పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావడంతో 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా మరింత మంది మహిళలకు అసెంబ్లీలో అడుగు పెట్టే అవకాశం లభించబోతుంది. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో రికార్డు స్థాయిలో మహిళా ప్రజా ప్రతినిధులు అడుగు పెట్టడంతో నింహపురి రాజకీయాల్లో నారీమణులు కీలక పాత్ర పోషించబోతున్నారని స్పష్టమవుతోంది..

16 మంది మహిళా జడ్పీటీసీలు

జిల్లాలోని 35 మండలాలకు సంబంధించి జడ్పీటీసీల్లో 16 మండలాలకు మహిళలే జడ్పీటీసీలుగా విజయం సాధించారు. ఏఎస్‌పేట నుంచి నంది ప్రభావతమ్మ, కోట నుండి తిరుమూరు వజ్రమ్మ, కలువాయి అరవ లిఖిత, అనంతసాగరం నుండి మెట్టుకూరు శిరీష, చేజర్ల నుండి రావి మల్లేశ్వరి, వెంకటాచలం నుండి దారా అన్నమ్మ, ఉదయగిరి నుండి మన్నేటి శ్రీలక్ష్మి, కలిగిరి నుండి మెట్టుకూరు శిరీష, ముత్తుకూరు నుండి నీలం ప్రవీణ, కావలి రూరల్ నుండి ఉప్పాల సింధూజ, సీతారామపురం నుండి వెంకటలక్ష్మి, తోటపల్లి గూడూరు నుండి జానా రజిని, విడవలూరు నుండి వెంకటశేషమ్మ, వరికుంటపాడు నుండి మూలేహరిత, మర్రిపాడు నుండి ప్రసన్న, కొండాపురం నుండి దామా పద్మలు జడ్పీటీసీలు విజయం సాధించి జిల్లా పరిషత్‌లో అడుగు పెట్టారు. గతంలో ఇంత పెద్ద సంఖ్యలో మహిళా జడ్పీటీసీలు లేరు. కూటమి ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల్లో ఆ రిజర్వేషన్‌లను అమలులోకి తీసుకురావడంతో జిల్లావ్యాప్తంగా మహిళా ప్రాతినిధ్యం భారీగా పెరిగినట్లయింది.

25 మండలాలకు మహిళలు అధినేత్రులు ..

జిల్లాలోని 35 మండలాల్లో 25 మండలాలకు మండలాధ్యక్షులుగా మహిళలే విజయం సాధించారు. దీంతో మండల పరిషత్‌లో మహిళలదే పైచేయి అయింది.

జిల్లా చరిత్రలో 70 శాతం పైగా మండల పరిషత్‌లు మహిళల చేతికి వెళ్లడం ఇదే మొదటి సారి. ప్రస్తుతం జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో 35 మండలాల్లో కేవలం 10 మండలాలకే మండలాధ్యక్షులు పరిమితమయ్యారు. 25 మండలాలకు మహిళలే అధినేత్రులు అయ్యారు. ఆత్మకూరు నుండి దావా సుమన్య, మర్రిపాడు నుండి పుట్టం విజయనిర్మలారెడ్డి, సంగం నుండి గుండుపల్లి మమత, అనంతసాగరం నుండి రమాదేవి, ఏఎస్‌పేట నుండి అబ్బూరి శ్రీవాణి, జలదంకి కె. భవాని, దుత్తలూరు నుండి మల్లంపాటి రాజేశ్వరి, గూడూరు నుండి పుట్టి సుప్రజ, రాపూరు నుండి దూదల వెంకట రమణమ్మ, బుచ్చిరెడ్డిపాలెం నుండి దారా అన్నపూర్ణ, కోవూరు నుండి కె. లలిత, సైదాపురం నుండి పొట్టేళ్ల పార్వతీ, నెల్లూరు రూరల్ నుండి యాకసిరి లలిత, తోటపల్లి గూడూరు నుండి చింతా దీప్తి, అల్లూరు నుండి కోడూరు యమున, కొండాపురం నుండి మలగల చెన్నక్రిష్ణమ్మ, బోగోలు నుండి కోడూరు రమా, దగదర్తి నుండి మాలేపాటి భవాని, ఇందుకూరుపేట నుండి గంపల సుజాత, కొడవలూరు నుండి ఈగ తిరుపతమ్మ, వెంకటాచలం నుండి ఏలూరు సుహాసిని, సీతారామపురం నుండి చింతకాయల కళావతి, మనుబోలు నుండి గాలి శాంతిప్రియ, కోట నుంచి సిద్ధప్పరెడ్డి పోలమ్మ, పొదలకూరు నుండి దామినేని శ్రీదేవమ్మ ఇలా 25 మండలాలకు మహిళలే మండలాధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో మహిళా చైతన్యానికి పెట్టింది పేరైన సింహపురిలో రాజకీయ రంగంలో కూడా మహిళలు పైచేయి సాధించారు.

ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాపూరు (రూరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : రాపూరు కచేరి ప్రాంగణంలో ఉన్న స్థానిక శాఖ గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభనిర్వహిస్తున్నట్లు లైబ్రరీ అధికారి అంజయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాధవ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు వారోత్సవాల యొక్క విశిష్టతను తెలియజేశారు. రాపూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, జేమ్స్ స్కూల్, మాధవ స్కూల్, గుడ్ షెఫర్డ్ స్కూల్, విద్యార్థులకు పలు రకాల వ్యాసరచనలు చిత్రలేఖనం, లాంటి పోటీలను నిర్వహించారు. పోటీలకు విజేతలైన విద్యార్థులకు మెమెంటో, డిక్షనరీస్, రైటింగ్ ప్యాడ్, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని స్కూళ్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమసముద్రంపేటలో..

ఏఎస్ పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం స్థానిక ఎంపీపీ పాఠశాల (ఉర్దూ)లో నిర్వహించారు. ఈ వారోత్సవాల సందర్భంగా బాలబాలికలకు డ్రాయింగ్, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి, పుస్తక పఠన ప్రయోజనాలు, సమాజంలో గ్రంథాలయాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. లైబ్రేరియన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సందర్శించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పి. మల్లికార్జునరావు, ఎస్. వెంకటయ్య, జె. రాజేశ్వరి, ఎస్‌కె. జాస్మిన్ పాల్గొన్నారు.

ఉదయగిరి ఆర్టీసీ డిపో తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న రీజనల్ మేనేజర్ షమీమ్

ఉదయగిరి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : ఉదయగిరి ఆర్టీసీ డిపోను నెలవారీ సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం రీజినల్ మేనేజర్ షమీమ్ సందర్శించారు. ఈ సందర్భంగా డిపో నిర్వహణ, అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంపై డిపో మేనేజర్ రమేష్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. డిసెంబర్ నాటికి నెల్లూరు జిల్లాలో ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయగిరి డిపోలోనూ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు



ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్వో

అనుమసముద్రంపేట, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఏఎస్ పేట మండలంలోని పీవో, ఏపీవోలకు మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని మోడల్ పాఠశాలలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో పి. ప్రసన్నకుమారి పాల్గొని క్రమబద్ధమైన ఎన్నికల నిర్వహణ కోసము పలు సూచనలు జారీ చేశారు. శిక్షకులు షేక్. విక్రమ్, రాహుల్, యు. శ్రీనివాసులు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల ఎన్నికల అధికారి కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణ ప్రభుత్వం బాధ్యత



ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

- లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- పాత కార్మిక చట్టాలు అమలు చేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కోవూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ నగర కమిటీ భారీ ర్యాలీ చేపట్టింది. ఈ మేరకు సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కార్మికులు కదం తొక్కారు. పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఇనమడుగు సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ కోడ్ల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన భద్రత, ఇతర హక్కులు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలు, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి నెలకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ కార్మికులకు సంక్షేమ భవనం ఏర్పాటు చేయడంతోపాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నుంచి కాపాడాలన్నారు. కార్మికుల ప్రజా స్వామిక హక్కులకు భంగం కలిగించే చర్యలను నిలిపివేయాలని, ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భూమి, అడవి, నీటిపై ప్రజలకు ఉన్న హక్కులను పరిరక్షించాలని, సహజ వనరులపై స్థానిక ప్రజలకు హక్కులు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న కార్మిక పోరాట కార్యక్రమంలో జిల్లా కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్లు, రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి నాగేశ్వరరావు, వేణు, రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్లు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఓటు నోటు లేదు.. అధికారంలోకి వస్తాం.. పనిచేస్తాం

ముత్తుకూరు, నవంబర్ 21(ఆంధ్రప్రభ) : ఎన్నికలంటేనే అభ్యర్థులు భయపడిపోయే రోజులు ఇవి. జనం బలం కన్నా ఆర్థిక బలం ఉంటేనే ఎన్నికల్లో పోటీ అనే విధంగా తయారైంది. పారిశ్రామిక ప్రాంతం ఈపూరు గ్రామంలో ఓటుకు నోటు లేదు.. గెలిపిస్తే పని చేస్తాం.. రెండు సంవత్సరాలు తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందనే అజెండాతో ఆ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఎన్నికల కమిషనర్ నిబంధనలు పాటిస్తూ ఎన్నికల ఖర్చు మాత్రమే భరిస్తామంటూ అంటున్నారు. ఓటర్లు కూడా ఈ ప్రతిపాదనకు ఓకే అంటున్నారు.

సజావుగా పూర్తయిన జడ్పీ ఎన్నికలు

- కొత్తగా వచ్చినా..
- పలు మండలాల్లో ఎంపీడీవోలు లేకపోయినా..
- సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ
- ఏ పోలింగ్ లేదు.. చెప్పుకోదగ్గ విమర్శలు లేవు



జడ్పీ ఎన్నికల రథసారథులు

నెల్లూరు (కలెక్టరేట్) ,నవంబర్ 21 (ఆంధ్రప్రభ)ః స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత నిర్వహించిన జిల్లా పరిషత్ ఎన్నికలు జిల్లాలో సజావుగా పూర్తయ్యాయి. ఎంపీటీసీలు, జడ్పీటీసీల ఎన్నిక తర్వాత మండల అధ్యక్షులు.. జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికతో ఈ ప్రక్రియ పూర్తయింది.

35 మండలాల్లో జిల్లా పరిషత్ ఎన్నికలు

జిల్లాలోని 35 మండలాల పరిధిలో ఎన్నికలు జరిగాయి. జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్.. ఎన్నికల షెడ్యూల్‌లను రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నెలలో విడుదల చేసిన విషయం విధితమే. జిల్లాలోని 35 మండలాలకు చెందిన 35 జడ్పీటీసీ స్థానాలకు..440 ఎంపీటీసీ స్థానాలకు ఈనెల 5న ఎన్నికల నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియలోనే మొత్తం 35 జడ్పీటీసీ స్థానాలలో ఐదు స్థానాలు ఏకగ్రీవం కావడం.. 440 ఎంపీటీసీ స్థానాలలో 78 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. 30 ఎంపీటీసీ స్థానాలకు 13 మంది..362 ఎంపీటీసీ స్థానాలకు 875 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ప్రధాన పోటీ కూటమి అభ్యర్థులు - వైసీపీ అభ్యర్థుల మధ్య కొనసాగింది.

సజావుగా ఓటింగ్, కౌంటింగ్

జిల్లా పరిషత్ కు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నిక నవంబర్ 5న జరగగా.. ఓట్ల లెక్కింపు నవంబర్ 7న జరిగింది. ఇటు ఓటింగు.. కౌంటింగ్ సజావుగా జరిగాయి. అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని కొన్నిచోట్ల ప్రతిపక్షాలు విమర్శించినా ఎక్కడ రీపోలింగ్ జరగలేదు. ఇక కొన్ని స్థానాలకు సంబంధించి రికౌంటింగ్ మాత్రం జరిగింది. ఇటు జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి.. అటు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మెజారిటీ సీట్లు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్న విషయం విధితమే. ఈనెల 19న ఎంపీటీసీల ప్రమాణస్వీకారం అనంతరం ఎంపీపీలు.. మండల ఉపాధ్యక్షులు ఎన్నిక జిల్లాలోని 35 మండలాల్లో జరగ్గా.. 20న జడ్పీటీసీల ప్రమాణ స్వీకారం,జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికను నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగింది. దీనితో ఎన్నికల ప్రక్రియ పూర్తయినట్టయింది.

కొత్తగా వచ్చినా..

జిల్లా పరిషత్ ఎన్నికల రథసారదులైన సీఈవో మధుసూదన్,డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్యలు కొత్తగా ఆయా బాధ్యతలు చేపట్టారు. మధుసూదన్ పదోన్నతిపై నెల ముందే జడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించగా... డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్య మూడు నెలల ముందు జిల్లాకు రావడం జరిగింది. ఇద్దరు అధికారులు జిల్లాకు కొత్తవాళ్లయినా జిల్లా పరిషత్ ఎన్నికలు సజావుగా,పక్కాగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.జిల్లాలోని తోట పల్లిగూడూరు,ముత్తుకూరు తదితర 7 మండలాలకు రెగ్యులర్ ఎంపీడీవోలు లేకపోయినా ఇన్‌చార్జిలతో ఆయా మండలాల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో.. జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సదా భార్గవి పర్యవేక్షణలో జడ్పీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేశారు.

ఇద్దరికీ అదనపు బాధ్యతలు

జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈవోల సమర్థత గమనించిన జిల్లా కలెక్టర్ ఇద్దరికీ అదనపు బాధ్యతలు అప్పజెప్పడం గమనార్హం. మూడు దశలలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి కావలి డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీలకు జరిగే మొదటి దశ ఎన్నికలకు స్పెషల్ ఆఫీసర్‌గా డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్యను.. ఆత్మకూరు గూడూరు రెవెన్యూ డివిజన్లో పరిధిలోని గ్రామ పంచాయతీలకు రెండవ విడతలో జరిగే ఎన్నికలకు సీఈవో మధుసూదన్‌ను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. ఇక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ని ర్వహిస్తున్న ప్రజా సమస్యల పరి ష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు నోడల్ అధికారులుగా ఈ ఇద్దరు అధికారులనే కలెక్టర్ నియమించడం గమనార్హం.

డిప్యూటీ మేయర్ తహసీన్‌కు.. ప్రత్యేక గౌరవం

- చివరి కౌన్సిల్ సమావేశంలో మేయర్ స్థానంలో డిప్యూటీ మేయర్



మేయర్ కుర్చీలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్

**నెల్లూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) ఃఃః

కూటమి బలపరిచిన కోవూరు సర్పంచ్ అభ్యర్థిగా వల్లెపు

- అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు
- కోవూరు నాయకులతో వీపీఆర్ కార్యాలయంలో ఎమ్మెల్యే భేటీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నెల్లూరు(జడ్పీ), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : కోవూరు పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. కోవూరు భవిష్యత్తు, ప్రజల అవసరాలు, పంచాయతీ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు పంచాయతీ నాయకులతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వల్లెపు సునీల్ బాబును కూటమి తరపున బలపరుస్తున్నట్లు ప్రకటించారు. ఉన్నత విద్యావంతుడిగా, సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న వల్లెపు సునీల్ బాబుకు సర్పంచ్‌గా పని చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. కోవూరు అభివృద్ధిని కాంక్షిస్తూ తీసుకున్న ఈ నిర్ణయానికి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. సునీల్‌బాబు విజయాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు 20 వార్డుల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతతో ముందుకు సాగుతూ కోవూరు పంచాయతీలో కూటమి విజయానికి బాటలు వేయాలన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే కోవూరు అభివృద్ధి, ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కోవూరును మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి తీరుతామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. పంచాయతీగా కోవూరుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

ఎంపీ వేమిరెడ్డిని కలిసిన జడ్పీ చైర్మన్ పోలంరెడ్డి



ఎంపీ వేమిరెడ్డితో పోలంరెడ్డి

నెల్లూరు(జడ్పీ), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జిల్లా పరిషత్ నూతన చైర్మన్ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ పొట్టేళ్ల ప్రసాద్, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు అన్ని విధాలా మద్దతుగా నిలిచి, విజయానికి సహకరించినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. జిల్లా పరిషత్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి, వైస్ చైర్మన్ పొట్టేళ్ల ప్రసాద్‌కి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తూ నెల్లూరు జిల్లాను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధం, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సమష్టి కృషితో నెల్లూరు జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.

కేంద్ర జలవనరుల శాఖ బృందం పర్యటన



వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిశీలనలో కేంద్ర జలవనరుల శాఖ బృందం

నెల్లూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నీటి యాజమాన్యంలో నెల్లూరు నగర పాలక సంస్థ నిర్వహణ పనితీరును పరిశీలించేందుకు కేంద్ర జల వనరుల శాఖ బృంద సభ్యులు కొల్లి రాంబాబు, డాక్టర్ ఎండీ పాషా గత మూడు రోజులుగా సంగం మండలం మహమ్మదాపురంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నెల్లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిధిలో నీటి నిర్వహణ పనులను జాతీయ జల పురస్కారానికి ఎంపిక చేయడానికి పరిశీలిస్తున్నట్లు వారు వెల్లడించారు. జలకాలుష్య నివారణ, నీటిని పొదుపు, పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తారని వివరించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు కోసం నగరపాలక సంస్థ చేపడుతున్న పనులు అభినందనీయమన్నారు. ఈ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక పంపి, అవార్డు కోసం సిఫారసు చేస్తామన్నారు. బృందం వెంట ఇంజనీరింగ్ విభాగం ఈఈ, చంద్రయ్య పీఎంయు సాయికృష్ణ ఉన్నారు.

ఇందుకూరుపేట మండల వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా వేగూరు

నెల్లూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇందుకూరుపేట మండల వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మోవిడి సురేష్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు లందిన నేపథ్యంలో ఆయనను సోషల్ మీడియా అధ్యక్షుడిగా తొలగించడం జరిగిందని కోవూరు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ రఫీ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన స్థానంలో ఇందుకూరుపేట మండల వైసీపీ సోషల్ మీడియా నూతన అధ్యక్షుడిగా వేగూరు హేమంత్‌ను నియమించడం జరిగిందన్నారు.

ప్రజలతో మమేకమవుతూ 42వ వార్డులో మట్టం శ్రావణిరెడ్డి ప్రచారం

- వార్డులోని అన్ని ప్రాంతాల్లో విస్తృత పర్యటన
- రాజకీయ అనుభవంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



ఓట్లు అభ్యర్థిస్తున్న మట్టం శ్రావణిరెడ్డి

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు మున్సిపాలిటీ 42వ వార్డు చెన్నూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మట్టం శ్రావణి రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని సీతవీధి,మిట్టవీధి, ఎరుకల కాలనీ, సారాయి వీధి, మధిర వీధి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి ప్రాంతంలోనూ ఓటర్లను నేరుగా కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు.వార్డు అభివృద్ధి, స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలపై వారితో చర్చిస్తూ తనను ఆదరించాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. వార్డులోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా కృషి చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా భవిష్యత్తులో నూ ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. మట్టం శ్రావణి రెడ్డికి రాజకీయ రంగంలో విశేష అనుభవం ఉంది. గతంలో చెన్నూరు మాజీ ఉప ఎంపీపీగా పనిచేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, కందుకూరు నియోజకవర్గ పరిశీలకురాలిగా బాధ్యతలు నిర్వహించారు. వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవంతో ప్రజా సమస్యలు, స్థానిక పరిపాలనపై అవగాహన కలిగి ఉన్నారు. ఈ అనుభవాన్ని గూడూరు 42వ వార్డు అభివృద్ధికి వినియోగిస్తాననే లక్ష్యంతో ఓటర్లను కలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు.ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మట్టం శ్రావణి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి రాజకీయ ప్రస్థానం

- మునిసిపల్ చైర్మన్ పీఠం వరకు.. భరత్ రాజకీయ ప్రస్థానం
- ఆర్ఎస్ఎస్‌తో మొదలై ఏబీవీపీ మీదుగా బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుదల
- పార్టీకి కష్టకాలంలోనూ అండగా నిలిచి జిల్లా అధ్యక్షుడి స్థాయికి
- కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్, వైస్ చైర్మన్, చైర్మన్‌గా కావలి మునిసిపాలిటీలో అనుభవం
- గతంలో మునిసిపల్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవమే ఇప్పుడు అభ్యర్థిత్వానికి ప్రధాన బలం



మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి భరత్‌కుమార్

కావలి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : విద్యార్థి దశలోనే సామాజిక, రాజకీయ సేవలపై ఆసక్తి పెంచుకున్న గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో నాయకుడిగా ఎదిగి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహించే స్థాయికి చేరుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీ పట్ల నిబద్ధత, ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తున్నాయి.1971 జనవరి 13న గుండ్లపల్లి బల్లయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించిన భరత్ కుమార్ యాదవ్, ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్‌గా కార్యకలాపాల్లో పాల్గొన్నారు. 1990లో ప్రాథమిక శిక్షా వర్గ్, 1991లో ప్రథమ వర్ష శిక్షణ పూర్తి చేశారు. అనంతరం ఏబీవీపీలో చురుకైన కార్యకర్తగా ఎదిగి, 1987లో కావలి పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. 1989 నుంచి 1992 వరకు గుంటూరు, కర్నూలు జిల్లాల్లో జిల్లా ఫుల్ టైమర్‌గా పనిచేస్తూ విద్యార్థి సంఘటనా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు.

బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుదల

ఏబీవీపీలో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన భరత్ కుమార్ యాదవ్, 1994లో బీజేపీ యువమోర్చా కావలి పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1997లో యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా, 1999లో బీజేపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 2002లో పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2005లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2008 నుంచి 2014 వరకు అదే బాధ్యతల్లో కొనసాగారు. 2017 నుంచి 2019 వరకు బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కన్వీనర్‌గా పనిచేశారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 2019 నుంచి 2023 వరకు బీజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చింది.

ప్రజాప్రతినిధిగా ప్రత్యేక గుర్తింపు

రాజకీయ కార్యకలాపాలతో పాటు ప్రజాప్రతినిధిగా కూడా భరత్ కుమార్ యాదవ్ తనదైన ముద్ర వేశారు. 2005లో కావలి మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై, కౌన్సిల్‌లో ఫ్లోర్ లీడర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2008లో జిల్లా ప్రణాళికా మండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2014లో మరోసారి కౌన్సిలర్‌గా ఎన్నికై, అదే ఏడాది మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2015 నుంచి 2017 వరకు కావలి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ

బీజేపీ తరపున ఎన్నికల బరిలోనూ తన సత్తా చాటేందుకు ప్రయత్నించారు. 2019లో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయగా, 2022లో ఆత్మకూరు అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

మునిసిపల్ పాలనపై అనుభవమే బలం

విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం, పార్టీ సంస్థాగత బాధ్యతలు, జిల్లా అధ్యక్ష పదవి, మున్సిపల్ కౌన్సిలర్ నుంచి చైర్మన్ వరకు సాగింది. ముఖ్యంగా కావలి మున్సిపాలిటీలో గతంలో చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు పట్టణ సమస్యలు, మున్సిపల్ పరిపాలన, స్థానిక సంస్థల పనితీరుపై అవగాహన కల్పించింది.ప్రస్తుతం కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బీజేపీ తరపున గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ పేరు తెరపైకి రావడంతో ఆయన రాజకీయ ప్రస్థానం మరోసారి చర్చనీయాంశంగా మారింది. భరత్ కుమార్ యాదవ్ రాజకీయ అనుభవం, పట్టణ అభివృద్ధిపై ఆయనకున్న అవగాహన ఓటర్ల తీర్పులో ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

జోరేపల్లిలో టీడీపీ సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్లు దాఖలు



నామినేషన్ వేయడానికి వెళ్తున్న మమతమ్మ

రాపూరు (రూరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ): రాపూరు మండలంలోని జోరేపల్లి, అక్కమాంబపురం గ్రామాల్లో టీడీపీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దందోలు మమతమ్మ, విష్ణుప్రియలకు రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సుమారు 600 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీగా బయలుదేరిన నాయకులు రామమందిరం దేవస్థానం, ఆంజనేయ స్వామి దేవస్థానం, ఓసూరమ్మ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, అక్కడి నుంచి గ్రామ సచివాలయానికి చేరుకుని సర్పంచి అభ్యర్థులుగా దందోలు మమతమ్మ, విష్ణుప్రియలు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అఖిల్ రమణారెడ్డి, హరికృష్ణ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, రామ చంద్ర యాదవ్, రామ్మోహన్ గౌడ్, నరేంద్ర గౌడ్, రవి యాదవ్, గోపి గౌడ్, దా సరి వెంకటరత్నం, వంగపాటి అంకయ్య, కాకి మస్తాన్, రాంబాబు గౌడ్, రవి గౌడ్,హరికృష్ణ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

40వ వార్డులో మౌనిక ప్రచార జోరు..

- ఇంటింటికీ సైకిల్ గుర్తు పరిచయం
- పాడిమిట్ట, శెట్టిగరిబీడు,ఎస్టీ కాలనీల్లో విస్తృత పర్యటన
- శిరీషకు మద్దతుగా ఓటర్లకు విజ్ఞప్తి



ప్రజల నుంచి ఓట్లు అభ్యర్థిస్తున్న మౌనిక

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): గూడూరు మున్సిపాలిటీ 40వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుకూరు మౌనిక ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. వార్డులోని పాటిమిట్ట, శెట్టిగరిబీడు, ఎస్టీ కాలనీల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. స్థానికులతో మమేకమవుతూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరు శిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మౌనిక ఓటర్లను కోరారు. విద్యావంతురాలైన శిరీషకు మద్దతు తెలిపి పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని ప్రచారంలో వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న కోట పట్టణ యువత

కోట,నవంబర్ 21 (ఆంధ్రప్రభ): మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వినోద్ కుమార్ రెడ్డి స్వగృహంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

19వ వార్డులో గుమ్మడి భరద్వాజ్‌కు మద్దతుగా ప్రచార జోరు

- స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల సమస్యలపై దృష్టి
- ద్రాక్ష పండ్ల గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి



ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థిస్తున్న గుమ్మడి భరద్వాజ్

గూడూరు, నవంబరు 21 (ఆంధ్రప్రభ): గూడూరు మున్సిపాలిటీ 19వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గుమ్మడి భరద్వాజ్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. వార్డులోని ఓటర్లను కలుసుకుంటూ తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చిన ఆయన, వార్డు అభివృద్ధి విషయంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడమే తన లక్ష్యమని వివరిస్తున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేస్తానని భరోసా కల్పిస్తున్నారు.ఎంటెక్ విద్యార్హత కలిగిన భరద్వాజ్, యువతకు ప్రజాప్రతినిధ్య అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని తన ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. వార్డు అభివృద్ధికి కొత్త ఆలోచనలు,ప్రణాళికాబద్ధమైన విధానాలు అవసరమని పేర్కొంటూ ప్రజల ఆదరణ కోరుతున్నారు. ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నారు. తన ఎన్నికల గుర్తు ద్రాక్షపండ్లపై ఓటు వేసి గెలిపించాలని 19వ వార్డు ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ఫైనాన్స్ ఆఫీసులోకి దొర్జన్యంగా చొరబడి రికార్డులు, నగదు చోరీ

నెల్లూరు(క్రైం), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : స్వగ్రామంలో రెండు కుటుంబాల మధ్య ఉన్న పాత గొడవలను మనసులో పెట్టుకుని ఓ వ్యక్తి మరో 6 మందితో కలిసి ఫైనాన్స్ కార్యాలయంలోకి దొర్జన్యంగా చొరబడి అక్కడ పనిచేస్తున్న ఓ మహిళను భయభ్రాంతులకు గురి చేసి ఆమెను బయటకు నెట్టివేసి ఆ ఆఫీసులో ఉన్న ఫైనాన్స్ లావాదేవీలకు సంబంధించి రికార్డులను, రూ.50 వేలు నగదును చోరీ చేసుకెళ్లిన ఘటనపై శనివారం చిన్నబజార్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. వివరాలిలా ఉన్నాయి. చేజర్ల మండలం గాలిపాలెం గ్రామానికి చెందిన పోలంరెడ్డి మహేంద్రరెడ్డి నగరంలో మైపాడు గేటు ప్రాంతంలో ఉంటూ వీఆర్‌సీ సమీపంలోని ఓ భవనంలో మహేంద్ర ఫైనాన్స్ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నాడు. ఆ కార్యాలయంలో చింతారెడ్డిపాలెంకు చెందిన దారా అరుణ రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తుంది. అయితే మహేంద్రరెడ్డి కుటుంబానికి తమ స్వగ్రామంలో యనమల ఆనంద్ కోటేశ్వర రెడ్డి కుటుంబంతో పాలంరెడ్డి వివాదాలు నడుస్తున్నాయి. ఈ గొడవలను మనసులో పెట్టుకుని ఆనంద్ కోటేశ్వరరెడ్డి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో కోటేశ్వరరెడ్డి, మరో 6 మంది మహేంద్రరెడ్డి ఫైనాన్స్ కార్యాలయంలోకి చొరబడి రిసెప్షనిస్ట్‌అరుణపై దౌర్జన్యం చేయడమే కాకుండా ఆమెను ఆఫీసు నుంచి బయటకు నెట్టివేసి కార్యాలయంలో ఉన్న విలువైన పత్రాలను, లెడ్జర్ బుక్స్, రికార్డులు, టేబుల్ డ్రాయర్‌లో ఉన్న రూ.50 వేలు నగదును చోరీ చేసుకుని వెళ్లారు. ఈ విషయాన్ని అరుణ తమ యజమాని మహేంద్రరెడ్డి ఫోన్ చేసి చెప్పడంతో అతను అక్కడికి హుటాహుటీన చేరుకుని చిన్నబజార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా.. నిందితుడు కోటేశ్వరరెడ్డి, మరో 6 మందిని కారులో అక్కడికి తీసుకుని వచ్చి ఫైనాన్స్ కార్యాలయం ఎదురుగా రోడ్డుకు అవతలి వైపు కారును పార్క్ చేసి ఈ దౌర్జన్యానికి పాల్పడి రికార్డు సంచులతో పాటు కారు ఎక్కి పరారైనట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయి ఉంది. రిసెప్షనిస్ట్‌దారా అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిన్నబజార్ ఇన్స్పెక్టర్ సీహెచ్. సీతారామయ్య నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గూడూరులో ఉరివేసుకుని యువకుడు మృతి

- ఈస్ట్ స్ట్రీట్‌లో విషాద ఘటన..
- మృతికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు



మృతి చెందిన మహీధర్

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు పట్టణంలోని ఈస్ట్ స్ట్రీట్‌లో ఓ యువకుడు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.ఈస్ట్ స్ట్రీట్‌కు చెందిన ఇంటూరు మహీధర్ (27) శుక్రవారం రాత్రి తన ఇంట్లోనే మృతి చెందాడు.ఈ ఘటనకు సంబంధించి గూడూరు ఒకటో పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మహీధర్ తన ఇంట్లోని బెడ్‌రూమ్‌లోకి వెళ్లి తలుపునకు లోపలి నుంచి గడియ పెట్టుకున్నాడు.కొంతసేపటి వరకు ఫోన్‌కు స్పందించక పోవడంతో అనుమానం వచ్చిన బంధువులు ఇంటికి చేరుకుని తలుపు తెరిచి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే బంధువులు అతడిని కిందకు దించి పోలీసులకు సమాచారం అందించారు.ఈ ఘటనపై గూడూరు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ వెల్లడించారు.యువకుడి మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, ఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మృతి చెందే సమయంలో యువకుడు అయ్యప్ప స్వామి మాల ధరించి ఉండటం గమనార్హం.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది

- ఏఎంవో సుధీర్ బాబు



విద్యార్థులతో మాట్లాడుతున్న సధీర్‌బాబు

కోట,నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని సమగ్ర శిక్ష అభియాన్ ఏఎంవో వి.సుధీర్ బాబు తెలిపారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. రికార్డుల సక్రమంగా ఉంచుకోవాలన్నారు.సీఆర్పీలతో సమీక్షించారు.పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులం,పాఠశాలను, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి జవాబు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీయాలన్నారు.వారికి సమాజంపై అవగాహన కల్పిస్తూ బోధన చేయాలన్నారు.మండలంలో పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం పాస్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో -1 దారా మస్తానయ్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

14వ వార్డులో టీడీపీ అభ్యర్థి జహంగీర్ ప్రచార హోరు

- మెట్టు వీధి, కంచుకోట, బ్రాహ్మణ వీధుల్లో విస్తృతంగా ఇంటింటా ప్రచారం



ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న జహంగీర్

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): గూడూరు పట్టణంలోని 14వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.వార్డులోని మెట్టు వీధి, కంచుకోట,బ్రాహ్మణ వీధి ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థి షేక్ జహంగీర్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఆయా వీధుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈసందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు ప్రజల ఆదరాభిమానాలతో ప్రజాసేవకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ ఓటర్లతో మమేకమయ్యారు.కేవలం తన అభ్యర్థిత్వానికే పరిమితం కాకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరి శిరీషకు కూడా ప్రజల మద్దతు అందించాలని కోరారు.చైర్‌పర్సన్ ఎన్నికల్లో చౌటూరి శిరీషను ఆదరించి గెలిపించాలని,వార్డు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మెట్టు వీధి నుంచి కంచుకోట మీదుగా బ్రాహ్మణ వీధి వరకు సాగిన ప్రచారంలో స్థానికులతో మమేకమవుతూ ఎన్నికల గుర్తులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ప్రాంతంలోనూ ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరడంపై ప్రచార బృందం దృష్టి సారించింది.ఈ కార్యక్రమంలో నాజర్, సద్దాం, మోబిన్,ముత్తుజా, రషీద్, అస్మద్ అహ్మద్ తదితరులు పాల్గొని ప్రచారంలో భాగస్వాములయ్యారు.

చౌటూరి శిరీషకు మద్దతుగా స్వర్ణలత విస్తృత ప్రచారం

- భర్త రావూరు సురేంద్ర, 30వ వార్డు ఏకగ్రీవ అభ్యర్థి పెంచలయ్యతో కలిసి ఇంటింటా ప్రచారం
- విద్యావంతురాలైన శిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి



ఇంటింటా ప్రచారంలో రావూరు స్వర్ణలత - సురేంద్ర దంపతులు, పెంచలయ్య

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు మున్సిపల్ ఎన్నికల ప్ర చారంలో భాగంగా 29వ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన టీడీపీ అభ్యర్థి రావూరు స్వ ర్ణలత .. చౌటూరు శిరీషకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. తన భర్త రా వూరు సురేంద్రతో కలిసి వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలు సుకున్నారు. తెలుగుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరు శిరీషను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి ము న్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా రావూరు స్వర్ణలత మాట్లాడుతూ విద్యావంతురాలైన చౌటూరు శిరీషకు మున్సిపాలిటీపరిపాలనపై మం చి అవగాహనతో పాటు ప్రజా సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే సామర్థం ఉందని పేర్కొన్నారు. విద్యావంతులు ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు చేపడితే పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదు పాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషిచేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే చౌటూరు శిరీషకు ఓటర్లు అండగా నిలవా లని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో 30వ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికై న టీడీపీ అభ్యర్థి ఏసుపాక పెంచలయ్య కూడా పాల్గొని శిరీషకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన రావూరు స్వర్ణలత, ఏసుపాక పెంచలయ్య ఇద్ద రూ వైర్‌పర్సన్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించడం ప్రాధాన్యతసంతరిం చుకుం ది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

రేషన్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట

- బియ్యం అక్రమ రవాణాపై విచారణ

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : జిల్లాలో రేషన్ మాఫియా ఆగ డాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అం దా ల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పక్కదారి పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. లీలా మోహన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చేందుకు పంపిణీ చేస్తున్న ఉచిత రేషన్ బియ్య ం పేదలకు పూర్తిస్థాయిలో అందకుండా అక్రమ వ్యాపారుల చేతుల్లోకి ఎలా చేరుతు న్నాయని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో అధికార పార్టీ నాయకుల అండదండలతో రే షన్ మాఫియా యథేచ్ఛగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతోందన్న ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.రేషన్ బియ్యం అక్రమ నిల్వలు, తరలింపులపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ, ఈ అక్రమ వ్యా పా రానికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోం దన్నా రు. కేవలం చిన్న స్థాయి వ్యక్తులపై చర్యలు తీసుకోవడం కాకుండా, ఈ అక్రమ వ్యాపా రం వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు. పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు ఎలా చేరుతోంది? అధి కారులకు తెలియకుండా ఈ అక్రమ రవాణా జరుగుతుందా? రాజకీయ అండ దం డ లు ఉన్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నిం చా రు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్ర త్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ పంపిణీ వ్యవస్థను పర్య వేక్షించాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి. లీలా మోహన్ డిమాండ్ చేశారు. పేదల బియ్యాన్ని దోచుకుంటున్న అక్రమ వ్యాపా రులకు అడ్డుకట్ట వేయాలని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నడవ ప్రకటనలో డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

నెల్లూరు(క్రైం), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : అనారోగ్యంతో ఓగుర్తుతె లియని వ్యక్తి వెంకటా చలం రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారం నెం.1పై శని వారం మృతి చెందాడు. మృతుడు 40-45 సంవ త్సరాల వయస్సు కలిగి ఉండి ఎడమ ఛాతి మీదనీ లిమ అనే అక్షరాలు పచ్చ బొట్టు ఉంది. 5.4 అడు గుల ఎత్తు, చామన చా య రంగు, వంగపూట రంగు ఫుల్ హ్యాండ్స్ షర్టు, బ్రౌన్ కలర్ నైట్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడు ఎవరు.. ఏ ప్రాంతానికి చెందినవాడు అన్న వివరాలు తెలి యరాలేదు. నెల్లూరు రైల్వే స్టేషన్ ఆన్ డ్యూటీ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు రైల్వే ఎస్సై ఎన్. హరిచందన సంఘటనా స్థలానికి చేరుకుని మృ తదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9247575628 ఫోన్ నెంబర్‌కు సంప్ర దిం చా లని రైల్వే ఎస్సై తెలిపారు.

ముగిసిన 59వ గ్రంథాలయ వారోత్సవాలు

- క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందుకున్న విద్యార్థులతో లైబ్రేరియన్, ప్రిన్సిపాల్

నెల్లూరు(సిటీ), నవంబర్ 21 (ఆంధ్ర ప్రభ) : నెల్లూరు నగర ం మూలాపేట నందు గల జస్టిస్ ఎం.ఆర్.ఏ. అన్సారీ స్మారక గ్రం థాలయంలో 59వ గ్ర ంథాలయ వా రోత్స వాల్లో భాగంగా శనివా రం ముగింపు వేడు క లు ఘనంగా జరిగా యి. గ్రం థాలయ అధి కా రిణి ఈశ్వరమ్మ ఆ ధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన రత్నం మార్వెల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ విచ్చేశారు. ముగింపు వేడుకల సం ద ర్భ ంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాధాకృష్ణ చేతుల మీదుగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు మొదటి, రెం డవ, మూడవ బహుమతులు కింద ఎగ్జామ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్స్‌లు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు స్థానికులు పాల్గొన్నారు.

41వ వార్డులో చెంచయ్య ఇంటింటా ప్రచారం

- ఎస్టీ కాలనీలో ఓటర్లను కలిసిన టీడీపీ అభ్యర్థి
- చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరి శిరీషకు మద్దతుగా ప్రచారం



వార్డులో ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న చెంచయ్య

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): గూడూరు మున్సిపాలిటీ 41వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుకూరు చెంచయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్టీ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. కాలనీలోని ప్రతి వీధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ను కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్య ర్థించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, కాలనీలో నెలకొన్న మౌలికసదు పా యాల అవసరాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి స మ స్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే తెలు గుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరి శిరీషను కూడా అత్యధిక మెజార్టీతో గెలి పి ంచాలని ఓటర్లను కోరారు. విద్యావంతురాలైన శిరీషకు మద్దతు తెలిపి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధితో పాటు పట్టణ స మ గ్రా భివృద్ధికి కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని ప్రచారం నిర్వ హిం చా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



గ్రామోత్సవంలో శ్రీ అయ్యప్ప స్వామి

కోట, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): కోట పట్టణంలో అయ్యప్ప భక్త బృం దం ఆ ధ్వర్యంలో గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.శని వారం శ్రీ కా మాక్షిదేవి సమేత సోమేశ్వర స్వామి ఆలయం నుంచి టింకర్ రవి గురుస్వామి ఆధ్వ ర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని ప్రారం భించారు.కరణాల వీధి ,బజా రు వీధి,గమల్లపాలెం,ఎన్ సీఆర్ నగర్,రవి నగర్,గోపాల్ రెడ్డి విగ్రహం మార్గం ద్వారా మెయిన్ బజార్ వీధిలో దళి తవాడ వరకు తీన్మార్,కేరళ,మంగళ వాయి ద్యాలతో,బాణాసంచా పేలుళ్లతో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహి ంచా రు.పురవీధుల్లో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు.తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశా రు .ఈ కార్యక్రమ ంలో అయ్యప్ప భక్త బృందం పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల అధికారులకు శిక్షణా తరగతులు



శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్ జయజయరావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్

కోట,నవంబర్ 21 (ఆంధ్రప్రభ):కోట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉ న్నత పాఠశాలలో శనివారం పంచాయతీ ఎన్నికలపీవోలు,ఏపీవోలకు తాహసీల్దార్ కటారి జయజయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో 341 మం ది పీవోలు,ఏపీవోలకు శిక్షణా తరగతుల నిర్వహించారు.ఎన్నికల నియమావళి పై సలహాలు, సూచనలు ఇచ్చారు.ఓటర్ల ఓటు వేసేసమయం,అదే రోజు ఓట్లు లెక్కింపు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు .. పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో మండల ట్రైనర్లు గోపి, శర్మ,మనోహర్ ,పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



విద్యుత్ శాఖ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు

నెల్లూరు(అర్బన్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరు టౌన్ డివిజన్ ప రిధిలోని రాజేంద్రనగర్ సబ్ డివిజన్, రాజేంద్రనగర్ సెక్షన్‌కు చెందిన ఇరుకాలమ్మ సబ్‌స్టేషన్‌లో రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని అదనంగా 8 ఎంవీఏ సామర్థం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ఏర్పాటు చేసి విజయవంతంగా ఛార్జింగ్ చేయడం జరిగింది. ఇప్పటికే ఈ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులో ఉండగా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మరో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు 33 కేవీ బ్రేకర్‌ను క ూడా ఏర్పాటు చేశారు. ఈ పనులకు మొత్తం సుమారు రూ.1.64 కోట్ల వ్యయం చేసినట్లు ఆపరేషన్ నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్ తెలి పారు. ఈ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా శివగిరి కాలనీ, సాయినగర్, ఇరు కాలమ్మ సంఘం, మహేశ్వరి నగర్, రాజీవ్ గృహకల్ప, పోలీస్ కాలనీ, శాంతినగర్, రామయ్యబడి రోడ్డు, రాజావారి వీధి, పల్లెమిట్ట, చాముండివారి తోట, బట్వాడి పాలెం తదితర ప్రాంతాలతో పాటు నెల్లూరు రూరల్ పరిధిలోని నరసింహకొండ వరకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుందన్నారు. దీనివల్ల ఆయా ప్రాం తాల వినియోగదారులకు మెరుగైన వోల్టేజ్‌తో నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. వినియో గదా రుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ మెరుగైన సేవలు అందించడమే ఏపీఎస్‌పీడీసీఎల్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఎల్క్ట్రికల్ ఇంజనీర్లు సతీష్, సుప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్ గాయ త్రీ, టీఆర్ఈ, ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

కోనలో చిలుక ద్వాదశి వేడుకలు



బంగారు గరుడ వాహనంపై శ్రీవారు

రాపూరు (రూరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : రాపూరు మండల పరిధిలో ని, పెంచలకోన క్షేత్రంలో శనివారం చిలుక ద్వాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు వే డుకలు నిర్వహించారు. ఉదయం 4 గంటలకు స్వామి వారికి అభిషేకం, 9.30లకు శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయంలో అష్టోత్తర శత కలిశాభిషేకము, సాలగ్రామ ధాత్రి పూజలు, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు కోనలోని నందన వ నంలో వన భోజన కార్యక్రమం నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీవారి ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 5:30 గంటలకు శ్రీ చెంచులక్ష్మి ఆది లక్ష్మి సమేత శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి బంగారు గరుడ సేవ, ఆస్థా నము, భక్తులచే సమర్పించబడిన 100 గొడుగులతో క్షేత్రోత్సవాన్ని ప్రధా నార్చ కులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో, మంగళ వాయిద్యం, గోవింద నామ స్మ రణతో అత్యంత వైభవంగా నిర్వహించారు.

19వ వార్డులో పిల్లెల శ్రీనివాసులుకు ప్రజాదరణ

- విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో మరోసారి బరిలోకి
- చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరి శిరీషకు మద్దతుగా ఓటర్లకు విజ్ఞప్తి

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): గూడూరు మున్సిపాలిటీ 19వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పిల్లెల శ్రీనివాసులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఇదే వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో మరోసారి ఎన్నికల బరిలో నిలిచారు. వార్డులోని ప్రజలతో ఉన్న పరిచయాలు, స్థానిక సమస్యలపై అవగాహనతో ఓటర్లను కలుసుకుంటూ త నకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విషయాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు.అలాగే ఆయన సతీమణి శ్రీదేవి సైతం గతంలో ఇదే వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా సేవలం దించారు. దీంతో పిల్లెల శ్రీనివాసులు కుటుంబానికి వార్డు ప్రజలతో సుదీర్ఘ పరిచయం ఉంది. ఈ అనుభవాన్ని ఆధారంగా చేసుకుని మరోసారి ప్రజల ఆదరణ కోరు తున్నారు. తనకు అవకాశం కల్పిస్తే వార్డులోని మౌలిక సదుపాయాల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలపై ప్ర త్యేక దృష్టి సారిస్తానని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పనిచేస్తానని అభ్యర్థిస్తున్నారు.ఇదే క్ర మంలో తెలుగుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి చౌటూరు శిరీషకు మద్దతుగా కూడా పిల్లెల శ్రీనివాసులు ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యావంతురాలైన శిరీషను చైర్‌పర్సన్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలంటే మున్సి పాలి టీలో పార్టీ అభ్యర్థులకు ప్రజల మద్దతు అవసరమని వివరిస్తున్నా రు. 19వ వార్డు అభివృద్ధితో పాటు గూడూరు పట్టణ ప్రగతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొంటూ ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



మృతి చెందిన పాండియన్ రాజేంద్రన్

నెల్లూరు(క్రైం), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : ముందు వెళ్తున్న లారీని వేగంగా మరో లారీ ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. సౌత్ ట్రాఫిక్ పోలీసుల వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం తంజావూరు జిల్లా కళాన్‌చేరి పాప నాశన ం ప్రాంతానికి చెందిన పాండియన్ రాజేం ద్రన్ (43) మినీలారీ డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. అదే ప్రాంతానికి చెందిన వెంకటే శ్వరన్ సుబ్రమణ్యం వరికోత మిషన్ ఆప రేటర్‌గా ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో పనిచేస్తున్నాడు. 20వ తేదీ పాండియన్ రాజేంద్రన్ తాడేపల్లిగూడెం నుంచి వెంకటేశ్వరన్ సుబ్రమణ్యంను లారీలో ఎక్కించుకుని తంజావూరు బయలు దేరా డు. శనివారం తెల్లవారుజామున గొలగమూడి క్రాస్ రోడ్డు సమీపంలోకి వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ స్పీడ్ బ్రేకర్ల వద్ద నెమ్మది కావడంతో పాండియన్ సడన్ బ్రేక్ వేసినప్పటికి మినీ లారీ అదుపుతప్పి ముందున్న లారీని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాండియన్ సంఘటనా స్థలంలోనే మృతిచెం దాడు. ప్రమాద ఘటనపై వెంకటేశ్వరన్ బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృ తదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

13వ వార్డులో కమలం జోరు

- ప్రచారంలో దూసుకెళ్తున్న దయాకర్
- 13వ వార్డులో ఆలయ పూజలతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దయాకర్

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : గూడూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డులో రాజకీయ ప్రచారం ఊపందుకుంది. టీడీపీ, జనసేన పార్టీ ల మద్దతుతో బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పట్టణ పార్టీ అధ్యక్షుడు కె. దయాకర్ ఓటర్ల ను ఆకట్టుకునేలా ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం సాయంత్రం శ్రీ కన్యకా పర మేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్ర చార బరిలోకి దిగారు. బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖుల సమ క్షంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఆయన, తన తండ్రి వెంకటేశ్వరరావు, సోద రుడు రాజు, కుటుంబ సభ్యులతో కలిసి వార్డులోని ఇళ్లకు వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ద యాకర్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను ఎప్ప టి కప్పుడు తెలుసుకుంటానని, నాయకుల సహకారంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో పాటు పార్టీ నాయకుల తోడ్పాటుతో 13వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని చెప్పారు. కమలం గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. ప్రచా రం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యుడు పనబాక కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కా ర్యదర్శి పర్కూరు బాలకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసులు, గుంజి శ్రీని వా సరావు, కార్యదర్శి కోవి భార్గవ్, మండల అధ్యక్షుడు నరేంద్ర, ఆలయ చైర్మన్ కొండ భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్, వైశ్య ప్రముఖులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బాలా మణి, యువ మోర్చా అధ్యక్షుడు శివకుమార్, నాయకులు తూపిలి లక్ష్మి, రమేష్, ఉ మా తదితరులు పాల్గొన్నారు.

తోడికోడళ్ల మధ్య సర్పంచ్ పోరు..

- అనంతపురంలో రసవత్తరంగా మారిన ఎన్నికల సమరం



మెట్టుకూరి పాపమ్మ



మెట్టుకూరి భారతమ్మ

కలిగిరి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): కలిగిరి మండలంలోని అన ం తపురం గ్రామ సర్పంచ్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఒకే కు టుంబానికి చెందిన తోడికోడళ్లు సర్పంచ్ పదవికోసం ప్రత్యర్థులు గా బరిలో నిలవడంతో గ్రామం లో ఎన్నికల వేడి పెరిగింది. టీడీ పీ బలపరిచిన అభ్యర్థిగా మెట్టు కూరి పాపమ్మ, వైసీపీ బలపరి చి న అభ్యర్థిగా మెట్టుకూరి భారత మ్మ పోటీ పడుతున్నారు. దీంతో వీరిద్దరిలో విజయం ఎవరిని వరిస్తుందన్న ఉత్కంఠ నెలకొంది. భారతమ్మ మాజీ మండలాధ్యక్షుడు మెట్టుకూరి రామిరెడ్డి సతీమణి కాగా, పాపమ్మ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ మెట్టుకూరి చిరంజీవిరెడ్డికి తల్లి. ఈ రెండు కుటుంబాలకు గ్రామంలో అనాదిగా రాజకీయ నేపథ్యం, పట్టున్నాయి. గతంలోనూ గ్రామంలో ఆధిపత్యం కోసం ఈ రెండు కుటుంబాలు రాజకీయంగా తలపడిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సర్పంచ్ ఎన్నికల బరిలో తోడికోడళ్లు ప్రత్యర్థులుగా నిలవడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

రావి ఆకుపై సూక్ష్మ చిత్రం



సూక్ష్మ చిత్రం

ముత్తుకూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : జిల్లా ప్రజా పరిషత్ ఉప చైర్మన్ పొట్టేళ్ల ప్రసా ద్ సూక్ష్మ చిత్రాన్ని సూక్ష్మ చిత్రకారుడు సోమ పద్మరత్నం శనివారం రావి ఆకుపై చిత్రీ కరి ం చారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఉన్న త స్థాయికి ఎదిగినందుకు శుభాకాంక్షలు తెలి యజేశారు.

పంచాయతీల బరిలో 26 మంది అభ్యర్థులు

- రెండు పంచాయతీలు ఏకగ్రీవం

వింజమూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : వింజమూరు మండలంలోని 12 పం చాయతీల ఎన్నికల్లో సర్పంచ్ బరిలో 26 మంది, వార్డు సభ్యుల బరిలో 183 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎంపీడీవో కె. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పంచాయతీల వారీగా ఏ. కిస్తీపురంలో 10 వార్డులకు 20 మంది వార్డు సభ్యులు, సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్య ర్థులు ఉన్నారు. బుక్కాపురం పంచాయతీలో 10 వార్డుల్లో 2 వార్డులు ఏకగ్రీవం కా గా .. 8 వార్డుల్లో 16 మంది, సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. చాకలకొండ ప ంచాయతీలో 12 వార్డులు ఉండగా.. 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ కూ డా ఏకగ్రీవం అయ్యారు. గుండెమడగల పంచాయతీలో 10 వార్డుల్లో 9 వార్డులు ఏ కగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఇద్దరు బరిలో ఉన్నారు. సర్పంచ్ ఏకగ్రీవం అయ్యా రు. జనార్దనపురం పంచాయతీలో 8 వార్డుల్లో 4 వార్డులు ఏకగ్రీవం కాగా.. మిగిలిన 4 వార్డుల్లో 8 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. సర్పంచ్ బరిలో ఇద్దరు ఉన్నారు. కాటేపల్లి పంచాయతీలో 12 వార్డుల్లో 8 వార్డులు ఏకగ్రీవం కాగా.. 4 వార్డుల్లో 9 మ ంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సర్పంచ్‌గా నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. నల్లగొండ పంచాయతీలో 10 వార్డులకు 24 మంది వార్డు సభ్యులు, సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. నందిగుంట పంచాయతీలో 8 వార్డుల్లో ఒక వార్డు ఏ కగ్రీవం కాగా.. 7 వార్డుల్లో 14 మంది పోటీలో నిలిచారు. సర్పంచ్ బరిలో ఇద్దరు అ భ్యర్థులు ఉన్నారు. రావిపాడు పంచాయతీలో 8 వార్డుల్లో ఒక వార్డు ఏకగ్రీవం కాగా, 7 వార్డుల్లో 14 మంది పోటీలో ఉన్నారు. సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. శంఖవరం పంచాయతీలో 8 వార్డుల్లో ఒక వార్డు ఏకగ్రీవం కాగా.. 7 వార్డుల్లో 14 మ ంది, సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. ఊటుకూరు పంచాయతీలో 10 వార్డుల్లో 20 మంది వార్డు అభ్యర్థులు, సర్పంచ్ బరిలో ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వింజమూరు పంచాయతీలో రెండు వార్డులు ఏకగ్రీవం కాగా.. 18 వార్డుల్లో 42 మంది వార్డు అభ్యర్థులు, సర్పంచ్ బరిలో నలుగురు అభ్యర్థులు ఉన్నారు. మండల ంలో చాకలకొండ, గుండెమడగల పంచాయతీ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయినట్లు ఎంపీడీవో తెలిపారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

నెల్లూరు(క్రైం), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరులోని పలు విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. నెల్లూరు దర్గామిట్టలోని మున్సిపల్ స్కూల్, గాంధీనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌తో పాటు నేతాజీనగర్‌లోని రామకృష్ణ మల్టీస్పెషాలిటీ హా స్పిటల్ నందు అగ్ని ప్రమాదాల నివారణ, అగ్ని భద్రతా చర్యలు, అత్యవసర సమ యాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సమ ర్థ వ ంతంగా స్పందించే విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నెల్లూరు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం. రాజా ఆధ్వర్యంలో నెల్లూరు ఫైర్ స్టేషన్ సిబ్బంది ఈ కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, అగ్నిమాపక పరికరాల వినియోగం, ప్రమాద సమయంలో సురక్షితంగా బయటపడే విధానాలు, అత్యవసర సహాయక చర్యలపై అవగాహన కల్పించారు. ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొంది ంచ డం, ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధే మనందరి లక్ష్యం

- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- మంత్రిని కలిసిన జడ్పీ నూతన పాలకవర్గం

నెల్లూరు(జడ్పీ) నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరు జిల్లా పరిషత్ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్ పొట్టేళ్ల ప్రసాద్ శనివారం సాయంత్రం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొ ంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పో లంరెడ్డి దినేష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా నూ త న బాధ్యతలు స్వీకరించిన అనంతరం వీరు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ నూతన పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారికి స్వయంగా స్వీట్ తినిపించి అభి నందించారు. జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ స ంక్షే మ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.



మంత్రి నారాయణతో జడ్పీ చైర్మన్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

కావలిలో కూటమి జెండా ఎగరాలి

- నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- కావలిలో ఇంటింటా ప్రచారం చేసిన వీపీఆర్



ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే తదితరులు

కావలి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమికి అండగా నిలిచినట్లే, కావలి మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను గెలి పి ంచాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు పిలు పుని చ్చా రు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి శనివారం సాయం త్ర ం ఆయన మున్సిపాలిటీలోని 42, 43, 44 వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నా రు. కూటమి తరపున 42వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన నాయ కురాలు మన్నేపల్లి తులసి, 43వ వార్డు అభ్యర్థి తెలుగుదేశం నాయకులు కొమరా రమ ణయ్య, 44వ వార్డు అభ్యర్థి జనసేన నాయకురాలు తిరువీధుల శ్యామల తరపున ఎం పీ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నా యకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, చేస్తున్న అభివృద్ధిని ప్ర జలకు వివరించారు. కూటమి అభ్యర్థులను గెలిపించి, పట్టణాభివృద్ధికి అండగా నిల వాలని కోరారు. ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి హయాంలో కావలిలో స్థానికంగా జరు గుతున్న అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మున్సిపాలిటీ ఛైర్మన్ స్థానంతో పాటు అన్ని వార్డుల్లో కూటమి కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు.

వేడుకగా శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి పల్లకీ సేవ

నెల్లూరు(కల్చరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నగరంలోని పడారుపల్లి నందు వెలసి యున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కి ఉదయం నుంచి కుంకు మార్చన, ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అలాగే సాయంత్రం ఆటోనగర్ చెం దిన శ్రీ హనుమాన్ డీజే కోలాటం వారిచే కోలా టం కార్యక్రమం భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవంపై ప్రతిష్టించారు. భక్తుల నడుమ పల్లకి సేవ వేడుకగా సాగింది. పల్లకి సే వ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా గొబ్బిళ్ళ శేషాద్రిరావు, లక్ష్మి ప్రసూన, కృష్ణ చైతన్య, నిత్య వారి కుటు ంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజా కార్యక్రమాలను దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త, 35వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివా రిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



శ్రీ వారి పల్లకీ సేవ పూలాలంకరణ


ఎన్నికల విధుల నుంచి మినహాయింపు

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : 60 సంవత్సరాలు దాటిన ఉద్యో గులు,వివిధ అనారోగ్యాలతో బాధప డు తు న్న వారిని ఎన్నికల విధుల నుంచి మినహా యించే విషయమై పరిశీలించాలని రాష్ట్ర ఎ న్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లు - జిల్లా ఎన్ని కల అధికారులకు సూచించింది. ఆంధ్రప్ర దే శ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) వారి విజ్ఞప్తి మేరకు 60 సంవత్సరాల వయసు పై పడ్డ వారు, వివిధ అనారోగ్యాలతో బాధ పడుతు న్న వారికి ఎన్నికల విధుల నుంచి మినహా యింపు ఇచ్చే విషయాన్ని పరిశీలిం చాలన్నా రు. అలాగే ఎన్నికల విధులు నిర్వర్తించిన వారికి ఎన్నికల పక్క రోజు సెలవు ఇ చ్చే విష యం కూడా పరిశీలించాలన్నారు.

ఆదిశంకర విశ్వవిద్యాలయ నాయకత్వానికి జగద్గురు ఆశీస్సులు


- రెండు పుస్తకాలను ఆవిష్కరించేందుకు అంగీకరించిన పీఠాధిపతి

గూడూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ): ఆదిశంకర డీమ్డ్ యూనివర్సిటీ వ్యవ స్థా పక ఛైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య, ఛాన్స్‌లర్ వంకి అరవింద శ్రీ ఆదిచుంచనగిరి మ హాసంస్థాన మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ డాక్టర్ నిర్మలానందనాథ మహా స్వామీజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిశంకర విశ్వ విద్యా ల య ప్రాంగణాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారికి ఆధ్యా త్మిక ఆశీస్సులు అందించాలని స్వామీజీని ఆహ్వానించారు.అలాగే డాక్టర్ వంకి పెం చలయ్య రచించిన గో ఆధారిత భారతీ య ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం - ఆచరణాత్మక పరిష్కారాలు అనే రెండు పుస్తకాల గురించి స్వామీజీ కి వివరించారు. దేశీయ గో ఆధారిత వ్యవసాయం, గ్రామీణ ఆర్థికాభివృద్ధి, యువతలో మాదకద్రవ్యాల నివారణ, పునరావాసం వంటి కీలక అంశాలతో ఈ పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. జాతి నిర్మాణం, యు వత సాధికారతకు ఈ అంశాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని అభినందించిన స్వామీ జీ, త్వరలో నిర్వహించనున్న కార్యక్రమంలో రెండు పుస్తకాలను అధికారికంగా ఆ వి ష్కరించేందుకు అంగీకరించారు.ఈ సమావేశం ఛాన్స్‌లర్ వంకి అరవిందకు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆమె గతంలో శ్రీ ఆదిచుంచనగిరి శిక్షణ ట్రస్ట్ ఆధ్వ ర్యంలోని విద్యాసంస్థలో విద్యనభ్యసించడంతో పాటు హైజంప్‌లో పాఠశాల రికా ర్డు ను నెలకొల్పారు. తన విద్యాభ్యాస రోజులను గుర్తుచేసుకుంటూ స్వామీజీ ఆశీస్సులు పొందారు.



జగద్గురు ఆశీస్సులు తీసుకుంటున్న వంకి పెంచలయ్య, అరవిందా

ఎమ్మెల్సీ బీదతో జడ్పీ చైర్మన్ పోలంరెడ్డి భేటీ



టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రతో జడ్పీ చైర్మన్ పోలంరెడ్డి

నెల్లూరు(జడ్పీ), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : నెల్లూరులోని మాగుంట లేఔట్ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్రను జిల్లా పరిషత్ చైర్మన్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్‌రెడ్డిలు శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛమిచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రవిచంద్ర జడ్పీ చై ర్మన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డిని కలిసిన జడ్పీ చైర్మన్ పోలంరెడ్డి



ఎమ్మెల్యే సోమిరెడ్డితో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు(జడ్పీ), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : సర్వేపల్లి శాసనసభ్యులు సో మి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని జిల్లా పరిషత్ నూతన చైర్మన్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు శని వారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలో తనకు అన్ని విధాలా మద్దతుగా నిలిచి, విజయానికి సహకరించినందుకు సోమిరెడ్డికి కృతజ్ఞ త లు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. జిల్లా పరి ష త్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్ర తినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తూ నెల్లూరు జిల్లాను మరి ంత అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగు నీరు, పారిశుద్ధం, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సం క్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సమష్టికృషితో నెల్లూరు జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.

ప్రజలకు జవాబుదారితనంగా ఉండండి

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు(జడ్పీ), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని, మన విజయానికి కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను మ ర్చి పో వ ద్దని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నూతనంగా గెలిచిన కార్పొరేటర్లు, అధికారుల పరి చ య కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలు గు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవ్వరు ఏ సమస్య చెప్పినా తక్షణమే స్పందించాలని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు ఆయన పిలుపుని చ్చారు.

జన ప్రభంజనంతో హోరెత్తిన వైకుంఠపురం

- కూటమి ఎన్నికల శంఖారావం
- మంత్రి సత్యకుమార్, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కావ్య, జనసేన నేత సుకుమార్‌రెడ్డిల సమక్షంలో భారీ ర్యాలీ

కావలి, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : కావలి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైకుంఠపురం ప్రాంతంలో కూటమి నిర్వహించిన ఎన్నికల ప్రచారం జనసందోహంతో హోరెత్తింది. 42, 43, 44 వార్డుల పరిధిలో నిర్వహించిన భారీ ర్యాలీ రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైకుంఠపురం సెంటర్ నుంచి పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు మీదుగా సాగిన ఈ ప్రచారంలో కూటమి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్, జనసేన నేత సుకుమార్ రెడ్డి తదితర కూటమి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలను నేరుగా కలుసుకుంటూ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి భరత్ కుమార్‌తో పాటు 44 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. వైకుంఠపురం ప్రాంతంలో కనిపించిన జనసమీకరణ కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

వైకుంఠపురానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. వైకుంఠపురం ప్రజల చిరకాల ఆకాంక్షఅయిన కలుగోలమ్మ తల్లి బ్రిడ్జి నిర్మాణ పనులకు వచ్చే ఏడాది మార్చిలో శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

కూటమి పాలనలో అభివృద్ధికి ప్రాధాన్యం

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు, కేంద్ర పథకాల అమలులో ఆటంకాలు ఎదుర య్యాయని విమర్శించారు. ముఖ్యంగా అమృత్ పథకం ద్వారా పట్టణ ప్రజలకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.కావలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్‌తో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైకుంఠపురంలో సాగిన ఈ భారీ ప్రచారం కావలి మున్సిపల్ ఎన్నికల పోరులో కూటమి తన బలాన్ని చాటుకునే ప్రయత్నంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

వైభవంగా శ్రీ రంగనాథస్వామి వారికి బంగారు గరుడసేవ

నెల్లూరు(కల్చరల్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : చిలుక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని రంగనాయకులపేట నందు వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవిసమేత శ్రీ రంగనాథ స్వామి వారికి తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారికి బంగారు గరుడసేవ, పేట ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు ఉత్తరాది మఠం (శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానం) వద్దకు వేంచేశారు. అక్కడ శ్రీ రంగనాథ స్వామివారికి, శ్రీ తులసి అమ్మవారికి తులసి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి పేట ఉత్సవం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కే.శే. వేముగుంట రాఘవేంద్రరావు కుమారులు వ్యవహరించారు. ఈ వేడుకల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన వైర్మన్ లెక్కల వెంకటరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గరుడ వాహనంపై దర్శనమిస్తున్న రంగనాథుడు

ఎన్నికల రోజు స్థానికంగా సెలవు

- వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటన : డీపీవో వెంకటరామన్

నెల్లూరు (కలెక్టరేట్), నవంబర్ 21 (ఆంధ్రప్రభ): జిల్లాలో మూడు దశలలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మూడు రోజులు స్థానికంగా సెలవు దినంగా ప్రకటించినట్టు జిల్లా పంచాయతీ అధికారి - అదనపు జిల్లా ఎన్నికల అధికారి వెంకటరామన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చివరి వైన గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి దశ ఎన్నికలు నవంబర్ 26న కావలి డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన 134 గ్రామపంచాయతీలలో.. రెండవ దశ ఎన్నికలు నవంబర్ 29న ఆత్మకూరు,గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 14 మండలాలకు చెందిన 297 గ్రామపంచాయతీలలో.. మూడవ దశ ఎన్నికలు డిసెంబర్ 3న నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాలకు చెందిన 267 గ్రామ పంచాయతీ లలో జరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ.. స్థానిక సంస్థల.. ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా రోజులలో ఆయా ప్రాంతాల్లో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించబడే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలకి పోలింగ్ ముందు రోజు ,పోలింగ్ రోజు స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. పైన తెలియజేయబడ్డ మూడు పోలింగ్ తేదీలలో వాణిజ్య, పారిశ్రామిక సంస్థలలో పనిచేసే సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు ప్రకటించామన్నారు. వారి ఉత్పత్తి దెబ్బతినకుండా ఉండేందుకు మరొక సెలవు దినములో పని గంటలు నిర్వహించుకునేటట్లు అలా వీలు కానీ పరిస్థితులలో సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకొంత సమయం అంటే మూడు గంటల వరకు అనుమతించాలన్నారు.



డీపీవో వెంకటరామన్

ప్రశాంతంగా ముగిసిన బీఎడ్ పరీక్షలు

వెంకటాచలం, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో జరుగుతున్న 3 సంవత్సరాల, 5 సంవత్సరాల ఎల్ఎల్బీ (రెగ్యులర్, సప్లిమెంటరీ) పరీక్షలు శనివారం తొమ్మిదవ రోజు కూడా ప్రశాంతంగా కొనసాగాయి. బీఎడ్ పరీక్షలు నేటితో ముగిశాయి. ఉదయం నిర్వహించిన 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల ఎల్ఎల్బీ మూడవ సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 331 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 283 మంది పరీక్షలు రాయగా.. 48 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఉదయం నిర్వహించిన బీఎడ్ మూడవ సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 1259 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 1212 మంది పరీక్షలు రాయగా.. 47 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన 3 సంవత్సరాల, 5 సంవత్సరాల ఎల్ఎల్బీ ఐదవ సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 476 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 429 మంది పరీక్షలు రాయగా.. 47 మంది గైర్హాజరయ్యారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగినట్లు పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ గోపాల్ వెల్లడించారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలి

- వైసీపీ కౌన్సిలర్లకు మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపు

ఆత్మకూరు, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని వైసీపీ తరపున ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వానికి ఎదురొడ్డి, అనేక ఒత్తిళ్లను అధిగమించి ప్రజల మద్దతుతో విజయం సాధించిన ప్రతి కౌన్సిలర్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో వైసీపీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల ఫలితాలు, పార్టీ అభ్యర్థుల పోరాటం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతో అధికార పార్టీ అడ్డదారులు తొక్కిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని తెలియజేశాయని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లోనే ఇంతటి ప్రజావ్యతిరేకతను మూటకట్టుకోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అధికార బలం, ప్రలోభాలు, ఒత్తిళ్ల మధ్య కూడా ప్రజల మద్దతుతో పోరాడిన వైసీపీ అభ్యర్థుల కృషిని అభినందించారు.ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు పదవులను కేవలం హోదాలుగా భావించకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా గుర్తించాలని సూచించారు. వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు నీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారులు తదితర సమస్యలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ఇప్పటికే మంజూరైన నిధుల వినియోగం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కౌన్సిల్ సమావేశాల్లో అధికారులను ప్రశ్నించాలని చెప్పారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను సభలో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులను గుర్తించామని మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. పార్టీకి కష్టకాలం ఎదురైనప్పటికీ వెన్నంటి నిలిచిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారితో పాటు ఓటమి ఎదురైన అభ్యర్థులు కూడా నిరుత్సాహపడకుండా ప్రజల్లోనే ఉండాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని సూచించారు. వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల పక్షాన నిలబడి పనిచేసే ప్రతి ఒక్కరికీ తన సహకారం ఉంటుందని మేకపాటి విక్రమ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు, సీపీయం నాయకులు దేవిడ్ రాజు, సంధాని, వైసీపీ నాయకులు బత్తిన నారాయణరెడ్డి, జమీర్ బాషా, ఇందూరు సురేంద్రరెడ్డి, కౌన్సిలర్లు ఆండ్రా సుబ్బారెడ్డి, పఠాన్ సర్దార్ ఖాన్, యాకసిరి మల్లెం కొండయ్య, నందవరం ప్రసాద్, కావాటి సుగుణమ్మ, యల్లంటి కల్పన, నాయకులు చల్లా నరసారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, షేక్. పర్వీన్, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, జమ్ము, కొప్పోలు వెంకటేశ్వర్లు, ప్రభు, బత్తల కవిత, మల్లికార్జున, శ్రీనివాసులు నాయుడు, ఖాదర్ బాషా, మస్తాన్‌వలి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆంధ్రప్రభ
పత్రిక కోసం
9618623544, 8328660291
.. మీకు ఆంధ్రప్రభ పత్రిక అందకపోతే ఈ నెంబరుకు ఫోన్ చేయండి
8328660291